స్థాపకులు : నెల్లూరు పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి గారు

ప్రస్తుత : నెల్లూరు శ్రీకాంతరెడ్డి

జమీన్‌ రైతు

సంపుటి : 76 సంచిక :37 16.9.2005 శుక్రవారం 12పేజీలు వెలపత్రి: రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో , అన్ని హంగులతో బాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్/నాన్‌వెజ్ స్పెషల్ లంచ్ లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్. ఉత్తమ ★ ★ ★ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ దక్కించుకోవడం కాంగ్రెస్ తరం కాకపోవచ్చు!

పీనుపీ ప్రభంజనం జోరుగా వీస్తోంది!

మునిసిపల్ ఎన్నికలకు ఇక వారం రోజుల వ్యవధి మాత్రమే వుంది. జిల్లాలో నాలుగు మునిసిపాలిటీలున్నా, మొదటి దశలో పోలింగ్ జరిగేది మాత్రం మూడింటిలోనే. వెంకటగిరికి మరొక వారం అదనంగా గడువు వుంది. మూడింటిలోనూ ఇప్పటికీ పరిస్థితి కుదుట పడలేదు. ఎన్నికల ముఖచిత్రం ఇప్పటికీ స్పష్టత సంతరించుకోలేదు. చాలా అయోమయాలున్నాయి -- ఇటు అభ్యర్థులలో, అటు పార్టీలలో కూడా. ఈ దశలో ఏ మునిసిపాలిటీలో ఎవరు గెలుస్తారు అనే వూహాగానం చేయడం సాహసం అవుతుంది. అందులోను ఇవి పరోక్ష ఎన్నికలు. వార్డు వారీగా కులం, వర్గం, బంధుత్వాలు, డబ్బు, అభ్యర్థి వ్యక్తిగత అభిమాన దురభిమానాలు వంటి కారణాలు బోలెడు ఎన్నికలను ప్రభావితం చేస్తాయి. వార్డు వారీగా ఎవరిది గెలుపు, ఎవరిది ఓటమి అనే అంచనా వేసుకోవలసిందే తప్ప, మొత్తం మీద వూహాగానం చేయడం చిలక జోస్యం చెప్పినట్లే వుంటుంది.

అయితే ఈ ఎన్నికలలో వూహించని పరిణామం ఒకటి రాష్ట్ర వ్యాప్తంగా తటస్థిస్తున్నట్లు మెల్లమెల్లగా అర్థమౌతున్నది. ఏడాదిన్నర క్రితం వైఎస్ రాజశేఖరరెడ్డి గారిని ఆరాధించి, కాంగ్రెస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించిన ఓటర్లు అదే కాంగ్రెస్ పట్ల వైముఖ్యాన్ని పెంచుకోవడమే ఆ పరిణామం. మారిన తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి ఈ ఎన్నికలను ఒక అవకాశంగా తీసుకోవడం కూడా అందులో భాగమే. ఏ కాంగ్రెస్‌వాది కూడా ఈ మార్పు వుంది అంటే ఒప్పుకోవడం లేదు. ఏ రాజకీయ పరిశీలకుడు కూడా ఈ పరిణామం జరుగుతుంది అంటే నమ్మడంలేదు. కానీ అది నిజం. రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వుద్ధృతంగా వీయబోతున్నాయి. తెలుగుదేశం పునరుజ్జీవనం జరగబోతున్నది. ఇవి పిల్లగాలులు కూడా కాదు; పెను ప్రభంజనాలు. ఓట్లు లెక్క పెట్టిన తర్వాత కానీ మా అభిప్రాయంతో ఎవరూ ఏకీభవించక పోవచ్చు.

ఈ ప్రభంజనం ప్రభావం నెల్లూరు జిల్లా మీద పడడం సహజం. దాన్ని గమనించుకోకుండా ఎన్నికలను తేలికగా తీసుకుంటున్నారు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ వాదులు; ఆ నమ్మకం లేక తెలుగుదేశం వాదులు కూడా ఎన్నికల పట్ల అంతగా శ్రద్ధ పెట్టడం లేదు. కానీ ఓటర్లు మాత్రం ఈ పాటికే ఒక నిర్ణయానికి వచ్చేశారు. నెల్లూరు కార్పొరేషన్‌లో ఆ మార్పు స్పష్టంగా కన్పిస్తున్నది. తమకు నలభై స్థానాలు వస్తాయని ధీమాగా ప్రకటిస్తున్నాడు కార్పొరేషన్ ఎన్నికల బాధ్యుడు ఆనం వివేకానందరెడ్డి. తమకు ఇరవై నుంచి ఇరవై రెండు వరకు రావచ్చునని మాత్రమే అంచనా వేస్తున్నారు తెలుగుదేశం నేతలు. కానీ మా అంచనా వేరుగా వుంది. గెలుచుకోగల్గిన స్థానాలు ఎన్ని అనేది చెప్పుకోవడానికి ఇంకా ఒక వారం వ్యవధి వుంది కానీ, ఇప్పటికిప్పుడు అడిగితే మాత్రం నెల్లూరు మేయర్ పదవిని తమ స్వంతం చేసుకోవడానికి ఎన్ని కావాలో అన్ని డివిజన్‌లలో తెలుగుదేశం పార్టీ గెలువబోతుంది అని చెప్పడం అతిశయోక్తి కాబోదు అన్పిస్తున్నది. కాంగ్రెస్‌కు ఇప్పటికే ఒక కన్పడడం లేదు. 12 సీట్లు అడిగి, ముఖ్యమంత్రిని నసపెట్టి, పిసిసి అధ్యక్షుడిని పోరుపెట్టి టిక్కెట్లు తీసుకున్నారామె. కానీ తీరా గూడూరు వచ్చేసరికి వాటిని ఇవ్వడానికి అభ్యర్థులు దొరకలేదు. ఏడు స్థానాలలో మాత్రమే పోటీలు పెట్టించారు. అందులో నాలుగు వరకు నామకార్థం అని చెప్తున్నారు. అయినా సరే తన ఉనికి నిలుపుకోవడానికి టౌన్‌లో వీరి చేత విడిగా ప్రచారం చేయిస్తున్నారామె. కాంగ్రెస్ పార్టీతో ఏ సంబంధం లేకుండా నడుస్తున్నది వారి వ్యవహారం. విచిత్రం ఏమిటంటే, టిక్కెట్లు తెచ్చుకునే వరకు పనబాక వెంటే వుండిన కోడూరు మీరారెడ్డి కూడా ఇప్పుడు ఆమెతో సంబంధం లేకుండా స్వంత కుంపటి పెట్టుకుని, తనకు దక్కిన ఒకటి రెండు వార్డులకు పరిమితమై పోయాడట. మొత్తం మీద గూడూరులో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలై పోయింది. కాంగ్రెస్ వాదులకు టిక్కెట్లు ఇప్పించడానికి నానా యాతన పడిన డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డే మొత్తం భారం మోయవలసిన అగత్యం ఏర్పడింది. అది ఆయన ఒక్కడి వల్ల కాకపోవడంతో, నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు అక్కడ కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని రంగంలోకి దింపాడు. చిరిగిన విస్తరి వలె వున్న కాంగ్రెస్‌ను ఒకటి చేసి గెలుపు బండి ఎక్కించడానికి శీనయ్య తంటాలు పడుతున్నాడు. మాజీ డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డికి గూడూరులోనే డ్యూటీ వేశాడు జనార్దనరెడ్డి గారు.

పోనీ ఈ గందరగోళాన్ని ఉపయోగ పెట్టుకుని లాభపడదామన్న ప్రయత్నం తెలుగుదేశం పార్టీలో వుందా అంటే అదీ లేదు. ఒక్క ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి తప్ప మరే తెలుగునేత కూడా చిత్తశుద్ధితో ఎన్నికల పనిచేయడం లేదు. మాజీ ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ అయితే ఎప్పుడో అదృశ్యమై పోయాడు. నల్లపరెడ్డి కుటుంబీకులు ఈవైపు ముఖం కూడా చూపడం లేదు. సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి చుట్టపు చూపుగా వెళ్లి పలకరించి వస్తున్నాడు.

అయితే, జనార్దనరెడ్డి గారితో సహా జిల్లా కాంగ్రెస్ యంత్రాంగం మొత్తం తన శక్తియుక్తులన్నీ కేంద్రీకరిస్తున్నా, ఆ పార్టీ ఆశించిన రీతిలో పుంజుకోలేక పోతున్నది; పెద్దగా అలుపు ఆయాసం లేకుండా తెలుగుదేశం పార్టీ మాత్రం జనంలోకి చొచ్చుక పోతున్నది. ఈ పరిస్థితికి కారణం – ప్రజలలో వీస్తున్న తెలుగుదేశం గాలులే అనడం నిజం. రాష్ట్రమంతటి వలెనే గూడూరులో కూడా కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. స్థానిక అనుకూలతలు, ఆధిక్యతలను మించి తోలుతున్నది ఆ గాలి. అందువల్ల ఫలితాలు కూడా అటే వుంటాయనడంలో సందేహమేమీ లేదు.

కావలిలో ఎట్టైనా సరే తెలుగుదేశం పార్టీని ఓటమికి గురి చేయాలన్నది మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి పంతం. శపథం పూని వున్నారాయన. అందుకోసం 15 వార్డులలో తన మనుషులను స్వతంత్రులుగా నిలబెట్టారు. వారికి డబ్బు, దస్కం పుష్కలంగా అందజేస్తున్నాడు. అసలే కావలిలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి అధ్వాన్నం చతుర్ముఖం అన్నట్లు వుంది. గత ఎన్నికలలో టిక్కెట్ తెచ్చుకొన్న మాదాల జానకిరామ్ ఎన్నికలు కాగానే అదృశ్యమై పోయాడు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి తన బంధువులకు పగ్గాలు పట్టివ్వాలని కోరిక. వారికా స్తోమత లేదు. తనను నిర్లక్ష్యం చేస్తున్న పార్టీకి బుద్ధి చెప్పాలన్నది వంటేరు వేణుగోపాలరెడ్డి పంతం. ఈ గొడవ, గందరగోళాలలో కావలి తెలుగుదేశం గాడి తప్పిపోయింది. అయితే వంటేరు నిలబెట్టిన 15 మంది అభ్యర్థుల వల్ల తెలుగుదేశం నష్టపోతుందా, లాభపడుతుందా అన్నది ప్రశ్న. తన మనుషులు కాబట్టి, వారికి పడేవన్నీ తెలుగుదేశం ఓట్లే కాబట్టి, ఆయా స్థానాలలో తెలుగుదేశం అభ్యర్థుల అవకాశాలను క్షీణింప జేస్తాయి అన్నది వ్యూహం. కానీ వంటేరు నిలబెట్టిన అభ్యర్థులలో నలుగురైదుగురు కాంగ్రెస్ అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బకొట్టేట్లున్నారని ఇప్పుడిప్పుడే వార్తలు వస్తున్నాయి. అది ఎంతవరకు నిజమో పరిశీలించి పై వారం చర్చించుకుందాం.

తరువ 6వ పేజీలో

గూడూరులోనూ అదే గాలి!

వంటేరు కోరిక తీరుతుందా?

FABER BAFFLE CHIMNEYS



FABER BAFFLE TRIOPLE ADVANTAGE

PERFORMANCE Smart suction upto 1000m3/hr
COMFORT Zero clogging, easy to clean
SECURITY Warranty for life

Authorised Dealer :

Sri Annapurna Marketing

R.R.Street, Nellore. Ph: 5523733, Cell : 98409011927

రైలు కట్టకావల కాంగ్రెస్ విలవిల

నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష

సిపిఎంలో తిరుగుబాటు

(1డివిజన్)

వెంకటేశ్వరపురం, జనార్దనరెడ్డి కాలనీ, ఇస్లాంపేట. ఓటర్లు: 6,857; (జనరల్ మహిళ).

పెన్నానదికి ఉత్తరాన వుండే ఒకటవ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం, జనార్దనరెడ్డి కాలనీ, ఇస్లాంపేటల్లో ముస్లిం జనాభా జాస్తి అభివృద్ధికి ఆమడ దూరంలో వుందీ డివిజన్. ప్రక్కనే పెన్న పారుతున్నా తాగునీటి సమస్యతో అల్లాడు తూంది. ఇప్పటికీ సరైన డ్రైనేజీ, రోడ్డు సౌకర్యం లేదు. దోమల మోతతో జనం అల్లాడి పోతున్నారు. సిపిఎంకు గట్టి పట్టున్న డివిజన్. పదేళ్ల క్రితం సిపిఎంకు చెందిన మూలం రమేష్ ఈ వార్డుకు ప్రాతినిధ్యం వహించాడు.

గత ఎన్నికల్లో సి.అన్నపూర్ణమ్మ అనే మహిళ సిపిఎం తరపున పోటీచేసి ఓడిపోయింది. ఈసారి ఆమెను ప్రక్కకు తప్పించి, అజ్మతున్నీసా అనే ముస్లిం మహిళను రంగంలోకి దించారు. దీనితో సిపిఎంలో తిరుగుబాటు రేగింది. అసమ్మతీయులు తెలుగుదేశం అభ్యర్థిని మండవ రాడికి మద్దతు పల్కుతున్నారు. మండవ రాడి - మండవ రామయ్య సతీమణి. మొదటి నుంచీ తెలుగుదేశాన్ని కనిపెట్టుకొని వున్న కుటుంబం వారిది. డివిజన్‌లో రామయ్యకు తెలియని మనిషి లేడు. అందరికీ అందుబాటులో వుండేవాడు. అందువల్ల అయ్యా, అమ్మా అంటూ ఇల్లిల్లూ కలేస్తున్నాడు. తను స్వంత పార్టీ సభ్యులను కూడేసుకోవడానికే సిపిఎం అభ్యర్థి తలక్రిందులౌతుంటే - రామయ్యకు ఇటు తెలుగుదేశం, అటు కాంగ్రెస్ పార్టీలు రెండూ కలిసి వస్తున్నాయి. రేపు ఫలితం ఎట్లా వుంటుందో వూహించడానికి ఈ పరిస్థితి అర్థం చేసుకొంటే చాలు.

ఇక్కడ 3,500 ముస్లిం ఓట్లున్నాయి. ఇద్దరు అభ్యర్థులూ దబ్బు విపరీతంగా ఖర్చు పెడుతుండడంతో పోటీ రసవత్తరంగా వుంది. ఇండిపెండెంట్ అమీనాబి కొన్ని ముస్లిం ఓట్లు చీలుస్తున్నది.

కూతుర్ని చెరిచిన నీచుడికి తెలుగుదేశం టిక్కెట్

(2డివిజన్)

బర్మాషెల్‌గుంట, అహ్మద్‌నగర్, జాకీర్‌హుస్సేన్‌నగర్(పార్ట్), పిసి నాయుడు నగర్. ఓటర్లు: 6350; (బిసి జనరల్).

ఓటర్లంతా గుడిసె వాసులు. రోడ్డు ప్రక్కన కాపురముండేవారు. సిపిఎం వ్యూహాత్మకంగా గతంలో ఆ పార్టీ కౌన్సిలర్‌గా పోటీచేసి ఓడిపోయిన స్వర్గీయ ఖాజా రహంతుల్లా కుమార్తె షేక్ మస్తానమ్మను పోటీకి పెట్టింది. ఈమె ఈ ప్రాంతీయురాలే. సిపిఎంకు గట్టి పట్టున్న ఈ డివిజన్‌లో తమ అభ్యర్థిగా పట్టపు కులస్తుడు కొండూరు శ్రీరాములును పోటీకి పెట్టింది తెలుగుదేశం పార్టీ. తను కన్నకూతురునే మానభంగం చేశాడన్న నేరారోపణతో పోలీసు కేసులో చిక్కిన ఘనచరిత్ర కల్గిన వాడు. ఇంత నీచ మనస్తత్వం కల్గిన వారికి ఓటేసేదెట్లా అనే నిరసనతో తెలుగుదేశం వాదులు కూడా అసహ్యించుకొంటున్నారు. తెలుగుదేశం ఎన్నికల నిర్వాహకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కూడా ఈ డివిజన్‌లో ప్రచారానికి రావడానికి ఇష్ట పడడం లేదు. కూతురిపై అత్యాచారం చేసిన వాడికి టిక్కెట్ ఎట్లా ఇచ్చావు అని జనం తన ముఖం మీద పేడనీళ్లు చల్లుతారని భయపడినట్లున్నాడు. ఇతడికి పట్టుబట్టి టిక్కెట్ ఇప్పించింది రమేష్‌రెడ్డి అట. ఎంతగొప్ప సంస్కారమో చూడండి ఆయనది. డబ్బు పుష్కలంగా వుంది అనే ఏకైక అర్హత చూసినట్లున్నాడు రమేష్‌రెడ్డి. డబ్బు కోసం నాయకులు గడ్డి తిన్నంత హేయంగా ఓటర్లు ఆశపడరన్నది వాస్తవం. తెలుగుదేశం అభ్యర్థి ఘనతర చరిత్రే, సిపిఎం అభ్యర్థిని మస్తానమ్మకు శ్రీరామ రక్ష.

ఛరిస్మా కల్గిన అభ్యర్థిని

(3డివిజన్)

శ్రీనివాసనగర్, కిసాన్‌నగర్, జాకీర్ హుస్సేన్‌నగర్ న్యూకాలనీ, రాజీవ్‌గాంధీ కాలనీ. ఓటర్లు: 4824; (బిసి మహిళ).

పాత వార్డులోని కిసాన్‌నగర్ మినహాయించి మిగతావన్నీ రెండో వార్డులోని ప్రాంతాలే. పూర్తి స్లమ్ ఏరియా.

కాంగ్రెస్ తరపున 2వార్డు మాజీ కౌన్సిలర్ పొట్టేటి చంద్రశేఖర్ భార్య పొట్టేటి విజయలక్ష్మి పోటీ చేస్తున్నారు. చంద్ర గతంలో వార్డు సమస్యలు పట్టించుకోలేదని జనం గోల. ప్రచారంలోనూ అదే నిలదీస్తున్నారు. డబ్బు కొరత ఆయన్ను సతమత పరుస్తున్నది.

తెలుగుదేశం తరపున బద్రి మంజుల ప్రచారంలో దూసుక పోతూంది. చొరవ, ఛరిస్మాతో మహిళా ఓటర్లను ఆకట్టుకొంటున్నది. డబ్బు దస్కంతో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీధర్‌కృష్ణారెడ్డి, వైటీనాయుడే కలిసి ఒకపూట ఈమె కోసం చేసిన ప్రచారంతో మంజుల బండి ఈ వార్డులో వేగంగా పరుగెడుతూంది.

బంగ్లాతోటను నరికిన కసాయి

(4డివిజన్)

బంగ్లాతోట, యనమలపాళెం, వేణుగోపాలనగర్, సాదావారిపాళెం, పుల్లమ్మసత్రం. ఓటర్లు: 4410; (బిసి జనరల్).

ఇరు పార్టీలకు గట్టి అభ్యర్థులు దొరికారు. తెలుగుదేశం అభ్యర్థి చామంటి రాము గతంలో తెలుగు విద్యార్థి సంఘం పట్టణాధ్యక్షుడు, తెలుగు యువత పట్టణ కోశాధికారిగా పనిచేశాడు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు. అందువల్లే చంద్రమోహన్‌రెడ్డి, అనురాధ, శ్రీధర్‌కృష్ణారెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి వచ్చి ప్రచారం చేసి వెళ్లారు. ఈ సందర్భంగా 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు టిడిపిలో చేరారు. రాము ప్రతి రోజూ ప్రచారంలో వున్నాడు - స్థానికుడు.

కాంగ్రెస్ అభ్యర్థి సంక్రాంతి కళ్యాణ్ ఈ డివిజన్‌కు వలస అభ్యర్థి, మాజీ దేశమీయుడు. అయితే విపరీతంగా డబ్బు ఖర్చు పెడుతున్నాడు. ప్రచారానికి మద్యం కేసులు అప్పుడే దింపేశాడు. టిడిపి ప్రచారానికి చంద్రమోహన్‌రెడ్డి వచ్చాడని, మరుసటి రోజు ఎమ్మెల్యే వివేకాను ఇక్కడకు రప్పించి ప్రచారం చేశాడు. హోరాహోరీ ప్రచారపు హోరుతో అదిరిపోతుంది డివిజన్.

బంగ్లాతోటను ఖండఖండాలుగా నరికి 4, 5, 7, 9 డివిజన్లకు పంచడం పట్ల ఈ ప్రాంతీయులు ఎమ్మెల్యేను కసాయిగా అభివర్ణిస్తూ, శాపనార్థాలు పెడుతున్నారు.

ఆశే తప్ప, కాసులు రాలడం లేదు

(5డివిజన్)

బత్తివారివీధి, వీవర్స్ కాలనీ, వెంగమాంబవీధి, నాగేంద్రనగర్. ఓటర్లు: 4068; (బిసి జనరల్).

వైటి నాయుడి సామ్రాజ్యం ఈ డివిజన్. ఇటుకరాళ్ల బట్టీలు, సున్నపు గనులు, ఐసుబండ్లతో నెల్లూరుకు వలస వచ్చిన పడమటి పల్లెల జనం పాతుక పోయారిక్కడ. ఈస్టిండియా కంపెనీని గుర్తుకు తెచ్చేటట్లుండే ఈ వీధుల్లో వైటి ఎంత చెప్తే అంత. పేరులో పేదరికం, పర్సులో కుబేరత్వం కల్గిన బీద రవిచంద్ర - వైటి ఆశీస్సులతో తన బావమరిది ఓంప్రకాష్‌ను తెలుగుదేశం అభ్యర్థిగా నిలబెట్టాడు. వీదావాళ్లు వచ్చారు కాబట్టి కౌన్సిల్ కట్టలు కాల్వలు కడతాయని ఆశపడ్డ తెలుగుదేశం కార్యకర్తలకు నిరాశే ఎదురౌతున్నది. వైటి

కొరవ 4వ పేజీలో




నెల్లూరు కార్పొరేషన్ 18వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి రమేష్‌రెడ్డితో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఒట్టూరు సంపత్ రాజు.



నెల్లూరు కార్పొరేషన్ ఒకటవ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న సిపిఎం అభ్యర్థి అజ్మతున్నీసా

ధనుంజయకి విజయహారతి - ఆరవ డివిజన్‌కు ఘనకీర్తి!



పి.ధనుంజయరావు (ధన),
6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

ఇదే మన
ఎన్నికల గుర్తు



శ్రీమతి సోనియాగాంధీ
ఎఐసిసి అధ్యక్షురాలు



డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు

సామాన్యులలో సామాన్యుడు, అభివృద్ధి పనులలో అసమాన్యుడు
అసాధ్యాలను సుసాధ్యం చేయగల సమర్థుడు
శ్రీ పి.ధనుంజయరావు (ధన) గారి గెలుపు
నెల్లూరు కార్పొరేషన్ 6వ డివిజన్ అభివృద్ధికి కచ్చితమైన మలుపు.

6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మీరియు అభిమానులు

పోలింగ్ తేది:
24.09.2005

Sponsored By Chiru Pasupuleti Reddy

పాతాళానికి పతనం

మన రాజకీయాల నుంచి సభ్యత, సంస్కారాలు అదృశ్యమైపోయి చాలా కాలం అయ్యిందని అందరికీ తెలుసు. మన నేతలు మంచిగా, మర్యాదగా మాట్లాడితే వింత కానీ, వెకిలిగా వికారంగా ప్రవర్తిస్తే తప్పు పట్టవలసిన పనే లేదు. అంతగా మన నేతల అసభ్యతను జీర్ణించుక పోయి వున్నారు జనం. ఇప్పుడు, ఆ స్థాయిని కూడా దాటి, ఆ దశ కూడా అధిగమించి, రాజకీయ వికృతత్వంలో కొత్తపుంతలు తొక్కుతున్నారు తెలంగాణా రాష్ట్ర సమితి నేతలు. పాతాళం క్రింద అంచుకు పతనం అయితే ఎట్లా వుంటుందో ప్రజలకు నిరూపించి చూపుతున్నారు.

టిఆర్ఎస్ నేత నరేంద్రకు మొదటి నుంచీ నోటి దురద ఎక్కువ. చదువు, చట్టుబండలు లేకుండా హైదరాబాద్ పాత బస్తీలో మత విద్వేషాల ప్రాతిపదికన రాజకీయ జీవితం గడిపినవాడాయన. వీధి రౌడీ చందంగా బ్రతికినవాడు. అటువంటి వాడిని ఏకంగా కేంద్రంలో మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ. టిఆర్ఎస్ అగ్రనేత కెసిఆర్‌కు కూడా వదరుబోతుతనం జాస్తి. కేంద్రంలో తమ ఆటలు సాగక పోవడం, సోనియాగాంధీ కూడా తమతో విసిగిపోయి వదిలి వేయడం, తెలంగాణా ఇప్పట్లో రాదని తేలిపోవడం, యుపిఏ కూటమిలో కూడా దానిపై ఏకాభిప్రాయం సాధించలేక పోవడం, ఇక్కడ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి తమను చీపురు పుల్లల క్రింద తీసిపడేసి, మునిసిపల్ ఎన్నికలలో ఒంటరిగా వదిలివేయడం వంటి పరిణామాలన్నీ కలిసి ఈ ఇద్దరు నేతలలో నిరాశ నిస్పృహలు సృష్టించాయి. తమకు ఇక భవిష్యత్తు లేదన్న మానసిక ఆందోళన వారిని కలిచి వేస్తున్నది. ఆ అయోమయంలో వారు ఏమి మాట్లాడుతున్నారో, ఏమి చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పిచ్చి పట్టిన వారి వలె, పైత్య ప్రకోపం తలకెక్కిన వారి వలె ప్రవర్తిస్తున్నారు.

తెలంగాణాను వ్యతిరేకించే వారి తలలు నరికి, వారి రక్తంతో తెలంగాణా మాత పాదాలు కడుగుతామని ప్రకటించాడు – నరేంద్ర. టిఆర్ఎస్‌కు అనుబంధంగా వారు ప్రారంభించిన తెలంగాణా జాగరణ సేన హింసాయుత పోకడలకు పూనుకుంటుందన్న వదంతులు వ్యాప్తి చెందే సమయంలో నరేంద్ర ఇట్లా మాట్లాడడం గమనార్హం. టిజెఎస్ తరఫున కర్రలే కాదు, అవసరమైతే ఎకె47 తుపాకీ కూడా పట్టుకుంటామని గొప్పగా చెప్పాడాయన. తెలంగాణా ప్రాంతంలో వుంటున్న వలసవాదులు తమతో కలిసి రాకుంటే, ఈ ప్రాంతం వదలి వెళ్లిపోవాలన్నట్లు మాట్లాడుతున్నాడు కెసిఆర్. తెలంగాణా వాసులు పూర్వకాలంలో సన్న బియ్యంతో అన్నం తినేవారని; జొన్న సంకటి తప్ప మరొకటి ఎరుగని ఆగర్భ దరిద్రులైన వలస వాదులు ఇక్కడకు వచ్చి, ఇక్కడి వారి సంపదనంతా కొల్లగొట్టి, ఇక్కడి వారిని దరిద్రులుగా మార్చి, తాము సంపన్నులుగా ఎదిగారని ఒక విచిత్రమైన వితండ వాదన వెలికి తెస్తున్నాడు కెసిఆర్. టిజెఎస్ సైనికులు అవసరమైతే హింసకు కూడా వెనుకాడరని; తమను కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని; తమ దయాధర్మం మీద కేంద్రంలో అధికారం నెరపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమను మంత్రులుగా తొలగించలేదని వెటకారపు వ్యాఖ్యలు చేస్తున్నారాయన.

ఈ రెచ్చగొట్టే ప్రకటనలు, ఈ బెదరింపు మాటల వెనుక వారి వుద్దేశాలేమిటన్నది అర్థం కావడం లేదు. తమ భవిష్యత్తు చీకటిమయం అయ్యిందన్న ఆక్రోశంతో మనసు చలించి మాట్లాడుతున్నారా; లేక, తెలంగాణా వుద్యమంలో హింసను ప్రవేశ పెట్టడానికి వుద్దేశ పూర్వకంగానే ఈ ప్రకటనలు చేస్తున్నారా అన్నది ఆలోచించవలసిన విషయం. ఈ రెండోది నిజమైతే మాత్రం, టిఆర్ఎస్ నేతలు నిప్పుతో చెలగాటమాడుతున్నట్లే లెక్క. తెలంగాణాలో లక్షలాది మంది కోస్తా జిల్లా వాసులున్నారు. రెండు తరాల నుంచీ దాన్నే తమ జన్మ స్థలంగా చేసుకుని, స్థిరపడిన వారున్నారు. వారిలో జీవన అభద్రత కల్పిస్తే రాష్ట్రంలో తీవ్రమైన అశాంతి, అలజడి చెలరేగుతుంది. 1970 దశకంలో మర్రి చెన్నారెడ్డి గారి తెలంగాణా ప్రజా సమితి ఇదే తప్పు చేసి, రాష్ట్రానికి తీరని అపకారం చేసింది. ఏ దారి తోచక ఆ దారిలో నడవాలన్న దురుద్దేశం టిఆర్ఎస్ నేతలలో కల్గితే మాత్రం, ఆ పోకడలను మొగ్గలోనే కఠినంగా తుంచి వేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వుంటుంది.

హింసను ప్రేరేపించే మంత్రులను తన క్యాబినెట్‌లో కొనసాగించడం ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఎంతమాత్రం సమంజసం కాదు. వారికున్న ఐదుగురు ఎమ్పీల బలం తగ్గితే యుపిఏకు మైనారిటీ ప్రమాదం వస్తుందన్న భయం కాంగ్రెస్ పెద్దలకు వుంటే వుండవచ్చు. దానికంటే తీవ్రమైన ప్రమాదం – ఈ మంత్రులను కొనసాగించడం వల్ల కల్గుతున్నది. ప్రజాస్వామ్యం మీద, సభ్యతా సంస్కారాల మీద యుపిఏ భాగస్వాములకు ఏ మాత్రం పరిగణన వున్నా వీరిద్దరినీ తక్షణం మంత్రివర్గం నుంచి తొలగించడం అవసరం.

జమీన్‌రైతు 50 ఏళ్ల క్రితం నాటి జమీన్‌రైతు

జమీన్‌రైతు
16-9-1955
పేజీలు: 12 వెల:0-2-0

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా హనుమంతరావు

నిన్న 15తేది సమావేశమై జిల్లా కాంగ్రెస్ సభ్యులు ఏకగ్రీవంగా వుభయ పక్ష సమరస విద్యా ప్రవీణ మన్నేపల్లి హనుమంతరావు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఒంటేరు వరదారెడ్డి గారు హనుమంతరావు గారి పేరును ప్రతిపాదించడం, వంగల్లు కోదండరామరెడ్డి గారు బలపరచడంతో ప్రశాంతంగా, వుద్రేక రహితంగా, చల్లగా, ఏకగ్రీవంగా ఎన్నిక జరిగి పోయింది.

హనుమంతరావు గారు కాంగ్రెసు వూరగాయకుండలో చాలా కాలంగా వూరి తత్సారూప్యాన్ని పొందిన వాడు దుడుకులు లేని వ్యక్తి. ఎసిరెడ్డి కెంత సన్నిహితుడో, గోపాలరెడ్డి గారి కంత సామీప్యుడు.

కార్యవర్గాన్ని నియమించుకొనే అధికారం అధ్యక్షునికే యివ్వడం సముచితమే. అందరితో సంప్రతించి సవరసయుతంగా నిర్ణయించమని మా సలహా. అధ్యక్షునికి యిరుపక్షాల వారు సహకరిస్తామని హామీ ఇవ్వడం సముచితంగానే వుంది.

కొత్త అధ్యక్షుడు అన్నిటికంటే ముందు కాంగ్రెస్ భవన జీర్ణోద్ధరణ కార్యక్రమానికి పూనుకొనమని మా మనవి. పది రూపాయల టిక్కెట్లు ముద్రించి, జిల్లా కాంగ్రెస్ సభ్యులు 70 మంది, మునిసిపల్ కౌన్సిలర్లు 30 మంది తలా పది టిక్కెట్లు విక్రయిస్తే పది వందల టిక్కెట్లు వెలపోగలవు. తద్వారా 10వేల రూపాయలు సులభంగా సేకరించవచ్చు. యితర విధంగా మరొక పదివేలు సంపాదించవచ్చు. ఇరుపక్షాల నాయకులు అనుకుంటే యిది బ్రహ్మాండం గాదు. వెంటనే యీ నిర్మాణ కార్యక్రమానికి దీక్ష వహించమని కోరుచున్నాము.

కాటన్ మార్కెట్ జూదం

9-9-55రాత్రి సబ్‌యిన్‌స్పెక్టర్లు సాంబిరెడ్డి, గోపాలరావు గార్లు దాడిచేసి రు.61-13-0ల డబ్బుతో 1.కె.కృష్ణయ్య, 2.జి.రాజా, 3.ఎస్.కె.కరీం, 4.టి.కృష్ణయ్య, 5.కొల్లోలు వెంకటరత్నం, 6.జి.కరుణాకరరావు, 7. గాదె నరసింహ గార్లను అరెస్టు చేసి, జామీను మీద విడుదల చేశారట.

ఈ జూదగాండ్లకు టిక్కెట్లు బుక్కులు అచ్చువేసి యిస్తున్న ముద్రణాలయాల వారికి మనవి.

ఈ జూదానికి ఏ విధమైన ప్రోత్సాహాన్ని యివ్వవద్దని బ్రతిమాలుచున్నాము.

కాఫీ పొడరు కల్తీకి రు.300

నందన్ కాఫీ పొడిలో 45పాళ్లు కల్తీ చేశాడని యజమాని కెకె నారాయణ నాయర్‌కు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు రు.300లుకే 13ది జుల్మానా విధించిరి.

కఠిన శిక్షలు నేర నిరోధాలకు అత్యంత ఉపకరిస్తవని పెద్దల, అనుభజ్ఞల మాట. అందుకనే దొంగతనానికి చేతులు తెగ్గొట్టమన్నాడు మనుస్మృతికారుడు. అది చేయగలిగితే కోటికొక్కడే ఇంత కఠిన శిక్ష అనుభవిస్తాడు.

దొంగత నాలు ఆ క్షణంలో నిల్చిపోవా?

నిజాయితీపరులను ఎన్నుకోండి!

జనవాణి

నెల్లూరు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగుతున్నాయి. నెల్లూరు మునిసిపాలిటీగా వున్నప్పుడు ఛేర్మన్, కౌన్సిలర్లు చేసిన అవినీతి పనులన్నింటిని 'జమీన్‌రైతు' బయట పెట్టింది. మంచినీటి ట్యాంకర్లు, చెత్త ట్రాక్టర్లు, బినామీ పేర్లతో కాంట్రాక్టులు చేసి పాత కౌన్సిలర్లు లక్షాధికారులయ్యారు. సోడియం లైట్లు మొదలుకొని వీధి కొళాయిల వరకు అమ్ముకొన్నారు. బూడిద సిమెంటు రోడ్లు వేశారు. ఈసారి ఎన్నికల్లో అవినీతి పరులకు తోడు, రౌడీలు, హంతకులు బరిలో వున్నారు. ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించి నిజాయితీ పరులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోకుంటే మరో ఐదేళ్లు బాధపడక తప్పదు.

నెల్లూరు టి.వి.నారాయణ

నెల్లూరీయులు విజ్ఞత చూపాలి

నెల్లూరు కార్పొరేషన్‌లో పోటీ చేయదలచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నుంచి సెప్టెంబరు 1తేది ఇందిరాభవన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇందిరాభవన్‌కు చాలా మంది అభ్యర్థులు, వారి మద్దతుదారులొచ్చారు. ఈ వచ్చిన వారిలో ఒక పెద్ద గుంపు రౌడీ మూకగా ప్రవర్తించింది. మట్టు మర్యాదలు, సాంప్రదాయాలు, నైతిక విలువలనే వాటిని పాతిక గజంలో పూడ్చిపెట్టి, వెర్రికేకలు, కేరింతలు వేస్తూ అసభ్యంగా ప్రవర్తించారు. దరఖాస్తులివ్వను వచ్చిన వారిని మహిళలనే విచక్షణ చూపకుండా నెట్టేశారు. ఈ మూకలు ఏ పార్టీ గ్రూపుకు చెందిన వారయినా రేపు కార్పొరేటర్లయితే నెల్లూరీయులు తమ కర్మని నిందించుకోవాలి. కార్పొరేషన్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించి ఏ పార్టీ వారయినా మంచి ప్రవర్తన గలవారిని తమ ప్రతినిధులుగా ఎన్నుకోవాలి. రౌడీ మూకలను ఓడించాలి. తర్వాత చింతించి ప్రయోజనం లేదు.

నెల్లూరు వి.అనంతరామయ్య

అభ్యర్థుల గత చరిత్రలు ప్రకటించాలి

కార్పొరేషన్, మునిసిపాలిటీ ఎన్నికలలో పోటీ చేయడానికి జనం వెల్లువలా ఎగబడ్డారు. కొన్నిచోట్ల కొట్లాటలు, ఆత్మహత్యా యత్నాలు జరిగాయి. కారణం సంపాదనకు ఈ పదవులు బాగా ఉపయోగపడడమే. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే వారంతా తమ గత చరిత్ర, ఆస్తిపాస్తులను నామినేషన్ దాఖలు నాడే తెలియజేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వు. కార్పొరేషన్, మునిసిపల్ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వివరాలన్నీ ప్రకటించాల్సి వున్నా కమిషనర్లు ఆ విషయాలు బహిర్గతం చేయడం లేదు. ఇలా చేయక పోవడం వల్ల దుర్మార్గులు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు అయిపోతున్నారు. ఏదైనా డివిజన్, వార్డులో అందరూ వెధవలే పోటీ చేస్తే వారిని ప్రజలు తిరస్కరించే అవకాశాలు చట్టం కల్పించక పోవడం బాధాకరం. దేశాభివృద్ధి కోరేవారందరూ ఈ విషయమై ఆలోచించాలి.

నెల్లూరు టి.కె.రెడ్డి

ఇది రైతు రాజ్యమా?

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, రాష్ట్ర మంత్రులు పదేపదే తమది రైతు రాజ్యమని, ఇందిరమ్మ రాజ్యమని చెబుతున్నారు. కాని రాష్ట్రంలో రైతుల స్థితిగతుల మెరుగుకు చిత్తశుద్ధి చర్యలు లేవు. రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో వున్నారు. ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక, మగపిల్లలను చదివించుకోలేక బాధపడుతున్నారు. కల్తీ విత్తనాలు, ఎరువుల అమ్మకం ఎక్కువై పోయింది.

కొడవలూరు కె.రమణయ్య

మీ దంత సమస్యలకు 'స్మైల్' ఒక పరిష్కారం

దంతాలకు సంబంధించి అనేక రకాల వ్యాధులకు, బాధలకు ఆధునిక దంత వైద్యం సరైన పరిష్కారం చూపుతోంది. స్థానిక రమేష్‌రెడ్డి నగర్‌లోని స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో దంత సమస్యలకు అత్యంత ఆధునికమైన దంత వైద్యం లభిస్తోంది. దంత వైద్యంలో అత్యుత్తమ ప్రమాణాలతో వైద్యం అందుబాటులోకి తెస్తున్న దంత వైద్యశాలగా నెల్లూరు నగరంలో ప్రసిద్ధి చెందుతోంది.



డా॥ జి.కిరణ్
స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు. ఫోన్: 2344693

విరిగిన పళ్ళకు కాస్మొటిక్ చికిత్స చేయడం, కృత్రిమ దంతాలను 'స్మైల్' అందంగా ఏర్పాటు చేయడం, వంకర పళ్ళను సరిచేయడం, పళ్ళ మధ్య సందులు సరిచేసి అందంగా తీర్చిదిద్దడం వగైరాలతో పాటు, చిగుళ్ళ వ్యాధులు, దంత వ్యాధులకు తగు ఆధునాతన చికిత్సలు చేయడంలో స్మైల్ దంత వైద్యశాల ముందడుగు వేస్తోంది. తక్కువ ఖర్చుతో పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అధునాతన వైద్యాన్ని అందజేయడంలో డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలోని 'స్మైల్' దంత వైద్యశాల తన ప్రత్యేకతను చాటుకుంటోంది.

కమ్మ్యానిస్టులకూ తిరుగుబాట్లు తప్పడం లేదు!

చూసుకొంటాడులే అని పర్లు విగపట్టి నట్లున్నాడు.

కాంగ్రెస్ అభ్యర్థిగా రమేష్‌రెడ్డి మాజీ శిష్యుడు పెళ్లూరి శ్రీనివాసులు పోటీ చేస్తున్నాడు. ఈయనకు కౌన్సిలర్ కావాలని చాలా కాలం నుంచి కోరిక అట. పోయిన సారి ఎన్నికలలో టిడిపి రెబల్‌గా పోటీచేసి ఓడిపోగా వివేకా చేరదీశాడు. ఈసారి ఎట్లయినా గెలవాలని గట్టి ప్రచారం చేస్తున్నాడు.

'ధన' ధనావతారం

(6డివిజన్)

లక్ష్మీపురం పార్శ్వ, జీనిగలవారి వీధి, శివాజీనగర్, చాకలవీధి(పార్ట్). ఓటర్లు: 5194; (బిసి జనరల్).

దేశం అభ్యర్థి కిన్నెర ప్రసాద్, వైటి నాయుడి శిష్యుడు. బాలకృష్ణ అభిమాన సంఘం నాయకుడు. పాత కౌన్సిలర్ కావడంతో ఈ పాటికే రెండుసార్లు ఇల్లిల్లూ తిరిగేశాడు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ధనుంజయరావు (ధన) కూడా వైటి శిష్యుడే.

అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఆశ్రయం స్వీకరించాడు. 'ధన' పేరుకు తగినట్లే ధనానికి లోటు లేనివాడు. దానితో వార్డులో ద్రవ్యం ద్రవమై పారుతున్నది. ఆ పరుగు అందుకోవడం కిన్నెర ప్రసాద్‌కు అలివి కావడం లేదు.

జనార్దనరెడ్డి గదప తొక్కనంటేనే టిక్కెట్

(7డివిజన్)

ప్రకాష్‌నగర్, పప్పులవీధి, స్టోన్‌హౌస్ పేట, కుమ్మరివీధి, చాకలివీధి (పార్ట్), నవాబుపేట. ఓటర్లు: 5359; (జనరల్).

ఎన్నికల సమీక్ష

(2వ పేజీ కొరవ)

ఓటర్లలో వైశ్యులు అధికం; వారెటు మొగ్గు చూపితే అదే ఫలితం. తెలుగుదేశం తరపున పప్పుల వ్యాపారి ఆర్‌కెటి శేషయ్య రంగంలో దిగాడు. వైశ్యులలో మంచి పేరుంది. ప్రచారం ఫాస్టుగా వుంది. పార్టీ కంటే వ్యక్తిగా శేషయ్యను అభిమానిస్తున్నారు వైశ్యులు.

కాంగ్రెస్ పార్టీ చివరి నిమిషం వరకు ఇక్కడ అభ్యర్థిని ప్రకటించలేదు. వైశ్య నాయకుడు పేరూరి నరసింహాలుకు ఇవ్వాలా వద్దా అని చివరి నిమిషం వరకు తటపటాయించారు. నేదురుమల్లి జనార్దన రెడ్డి గదప తొక్కను అని ప్రమాణం చేస్తే టిక్కెట్ నీకే ఖరారు చేస్తానన్నారట కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి. అందుకు పేరూరు నరసింహాలు ఇష్టపడలేదు. దానితో ఎవరూ దొరకక, దాసా లక్ష్మీనారాయణ అనే అనామకుడికి టిక్కెట్ ఇచ్చారు. వాస్తవానికి ఇక్కడ లక్ష్మీనారాయణ కన్నా బిజెపి అభ్యర్థి గుర్రం కృష్ణమూర్తి ప్రచారంలో శేషయ్యతో పోటీ పడుతున్నాడు.

కాంగ్రెస్ నామ మాత్రం

(8డివిజన్)

రేబాలవారి వీధి, ఉస్మాన్‌సాహెబ్ పేట, తడికలబజారు, అరుంధతీయపాళెం. ఓటర్లు: 7160; (జనరల్ మహిళ).

ఈ డివిజన్‌లో వైశ్య ఓటర్లు అధికం. తెలుగునేత ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి పలుకుబడి ఎక్కువ. దేశం అభ్యర్థిగా సాయిలతను ఆ పార్టీ తొలి జాబితాలోనే ఎంపిక చేస్తే కాంగ్రెస్ చివరి నిమిషంలో ఓలేటి సుశీలను తమ అభ్యర్థిగా ప్రకటించింది.

గతంలో 7వ డివిజన్‌లో బిజెపి అభ్యర్థిగా గెల్చిన విజయలక్ష్మి కొత్తగా రంగంలో దిగిన మహిళలిద్దరికీ మంచి పోటీనిస్తున్నా పార్టీ పరంగా, శ్రీధర్‌కృష్ణారెడ్డి పలుకుబడి పరంగా తెలుగుదేశం అభ్యర్థిని అందరికంటే ముందు పరుగెడుతున్నది. కాంగ్రెస్ పోటీ నామకార్థం కావచ్చు.



నెల్లూరు కార్పొరేషన్ 44వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి మార్కెట్ నాగేశ్వరరావు.

రెడ్డి, కమ్మ కుల పోరు

(9డివిజన్)

బంగ్లాతోట, కుసుమ హరిజనవాడ, గాండ్లమీధి, నజీర్‌తోట, ఆర్‌కె.నగర్, ఎఫ్‌సిఐ కాలనీ, షిర్డీసాయినగర్. ఓటర్లు: 5599; (జనరల్ మహిళ).


ఇక్కడ రెడ్డి, కమ్మ కులాల మధ్య సంకుల సమరం జరుగుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థి వై.ఉషారాణి రైసుమిల్లర్ల సంఘ నాయకుడు రామచంద్రయ్య నాయుడు కోడలు. ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే శ్రీహరినాయుడు గారి కుమార్తె. గెలిస్తే మేయర్ అవుతారన్న ప్రచారం సాగుతూంది. తెలుగుదేశం అభ్యర్థి ధనూజ బంగ్లాతోటవాసి, ఆమెకు రెడ్డి కులస్తులు బాహాటంగా మద్దతు పలుకుతున్నారు. ఉషారాణి స్థానికురాలు కాదనేది వీరి వాదన. పోటీ చేస్తున్న అభ్యర్థులిద్దరూ స్థితిమంతులు కావడంతో డబ్బు మంచి నీళ్ల వలె పారుతున్నది. నగరంలో మరే మహిళా స్థానంలోనూ ఇంత ధనాదం బరం లేదు.

తెలుగు కంచుకోటలో కామ్రేడ్‌ల ప్రయాస

(10డివిజన్)

ఉస్మాన్‌సాహెబ్‌పేట, రామ్‌నగర్, సిఆర్‌పిడొంక, కామాటి హరిజనవాడ, ఎన్‌డిఆర్ లేఔట్. ఓట్లు: 6404; (జనరల్).

గతంలో శ్రీధర్‌కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెల్చిన డివిజన్. బాగా అభివృద్ధి పనులు చేశాడు. ఎన్నేళ్లు గడిచినా



షేక్ మౌజుద్దీన్
44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

మౌజు హమారా - హమారే సాత్ రహేగా!



మనలో ఒకడు మౌజు, ప్రజాప్రతినిధి కాక మునుపే గూడులేని ముస్లింలకు ఖుద్దూస్ నగర్ ఏర్పాటు చేసిన ధీశాలి. నీ గెలుపు 44వార్డు అభివృద్ధికి రాచబాట.

జనాబ్ షేక్ మౌజుద్దీన్ గారికి

(లేట్ షేక్ ఖుద్దూస్ సాహెబ్ (మాజీ కౌన్సిలర్) గారి కుమారుడు)

హస్తం గుర్తుపై ఓటెయ్యండి.
అఖండ విజయాన్ని చేకూర్చండి.


ఎన్నికల గుర్తు

44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

పోలింగ్ తేది:
24.09.2005

Sponsored By SK.Mukram

కొరవ 11వ పేజీలో



వి.లలితారామ్
134 డివిజన్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

నవశకానికి నాంది పలుకుదాం - లలితారామ్‌ను గెలిపిద్దాం!



స్వర్గీయ ఎన్టీరామారావు



శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



ఇదే మన ఎన్నికల గుర్తు

బాలాజీనగర్ ప్రగతికి వాకిళ్లు తెరుద్దాం
ఒక మంచి ఆశయం కోసం,
ఆదర్శం కోసం మన ముందుకు వచ్చిన
శ్రీ వి.లలితారామ్ గారిని గెలిపిద్దాం
నవశకానికి నాంది పలుకుదాం.

134వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మీలయు అభిమానులు

పోలింగ్ తేది:
24.09.2005

అనూరాధను డివిజన్‌లోనే అడ్డగించే ప్రయత్నం!

నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష

గురు శిష్యుల సతుల మధ్య పోటీ
(12 డివిజన్)

ఎసినగర్, పద్మావతినగర్. ఓటర్లు: 5675; (జనరల్ మహిళ).

ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి పగటి పూట కూడా పీడ కలలు తెప్పించే వారిలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మొదటివాడు. గత ఎన్నికల్లో ఇక్కడ వివేకా సోదరుడు ఆనం జయకుమార్‌రెడ్డికి ఓటమి పరాభవం రుచి చూపింది శీనయ్యే. ఆ కక్షతోనే మొత్తం బాలాజీనగర్ మీద శీనయ్య పోటీ చేయడానికి డివిజనే లేకుండా పునర్విభజనను తీన్తారు చేశారు. ఆ ప్రక్రియలో ఇది మహిళలకు రిజర్వు అయ్యింది. తనకవకాశం లేకపోవడంతో తన భార్యను రంగంలోకి దింపాడు శీనయ్య.

కాంగ్రెస్ తరపున వికాస్ స్కూలు యజమాని కర్తం ప్రతాప్‌రెడ్డి సతీమణి జ్యోతిని నిలబెట్టారు. పూర్వాశ్రమంలో ప్రతాప్ – శీనయ్య శిష్యుడే. స్కూలు నిర్వహణలో సమర్థత వల్ల ప్రతాప్‌కు ఈ ప్రాంతంలో మంచిపేరు, పరిచయాలు వున్నాయి. వాటిని రాజకీయంగా వాడుకోవాలన్నది ప్రతాప్ ప్రయత్నం. అయితే స్కూలు ప్రతిష్టను పణంగా పెట్టవలసినంత గొప్పదా – కార్పొరేటర్ పదవి?

శీనయ్యకు ఈ డివిజన్‌లో ఎంతటి పటిష్టమైన పునాదులున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పైగా మేయర్‌గా తన సతీమణిని ప్రతిపాదింప జేసుకొనే ఛాన్సూ వుంటుంది – కాలం కలిసి వస్తే! అందువల్ల సర్వశక్తులూ ఒడ్డి పోరాడక తప్పదు. దీనితో వార్డులో పోటీ మహా రంజుగా వుంది.

ఎమ్మెల్యేలను మెప్పించిన భాజాను జనం మెచ్చేనా?
(13 డివిజన్)

గుర్రాలమడుగు సంఘం, బాలాజీ నగర్, ఎసినగర్ పార్టు. ఓటర్లు: 5342; (బిసి జనరల్).

సిపిఎం ఆఫీసున్న డివిజన్ ఇది. మామూలుగా అయితే దీన్ని వారికే వదిలెయ్యాలి. కాని ఆదాల ముచ్చటపడి తన అనుచరుడు, బెంగుళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ భాజావలిని ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి పెట్టాడు. గతంలో భాజావలి సోదరుడు బాష ఈ వార్డులో గెల్చాడు.

మునిసిపల్ కమిషనర్ ఛార్లెస్ ఉమాపతి ఎన్నికల విధుల నుంచి సస్పెండ్ కావడానికి కారణం ఈ డివిజన్‌లో జరిగిన గందరగోళాలే. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు – ఇటు ఆనం వివేకానందరెడ్డి, అటు ఆదాల ప్రభాకరరెడ్డిలు భాజావలికి ఇస్తున్న ప్రాధాన్యత. ఈ డివిజన్‌లో ఆరేడు వందల ముస్లిం ఓట్లున్నాయని; సిపిఎంకు పటిష్టమైన యంత్రాంగం వున్నదని వాటితో తాను బయటపడి పోగలనని భాజావలి ఆశ.

ఆయనపై పోటీచేస్తున్న వి.లలితా రామ్ సివిల్ ఇంజనీరు. లలితారామ్ సభ్యత, సంస్కారాలు కల్గిన యువకుడు; విద్యావంతుడు. మధ్యతరగతి వాసులు అధికంగా వుండే ప్రాంతం కాబట్టి, లలితా రామ్ సులువుగా చొచ్చుక పోగల్గుతున్నాడు. తెలుగుదేశానికి రాజీనామా చేసిన సుభాన్ ఇండిపెండెంట్‌గా పోటీ చేయడం లలిత్‌రామ్‌కు పెద్ద చికాకే.

చింతారెడ్డిపాళెంలో పసుపు జెండాలు
(14 డివిజన్)

బాలాజీనగర్ (ఎక్స్), పుట్టవీధి, రాంజీనగర్, లక్ష్మీనగర్, యలమలవారిదిన్నె, చింతారెడ్డిపాళెం. ఓటర్లు: 6799; (ఎస్‌సి జనరల్).

చాలా పెద్ద డివిజన్. బాలాజీ నగర్‌లో ప్రారంభమై, చింతారెడ్డిపాళెంలో ముగుస్తుంది.

టిడిపి తరపున కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన అనుచరుడు తానే మస్తాన్ రావును నిలబెట్టాడు. చింతారెడ్డిపాళెంలో గతంలో 'ఆనం' వాళ్లు ఏ రంగు జెండాలు కడితే, అవి మాత్రమే ఎగిరేవి. ప్రస్తుతం ఆనం రమణారెడ్డి, వివేకాను ధిక్కరించి పసుపు జెండాలు ఎగురవేశాడు.

కాంగ్రెస్ తరపున కూడా గట్టి అభ్యర్థి– ఊటుకూరు ఆదిశేషయ్య పోటీ చేస్తుండడంతో ఇరు పార్టీల అనుచరులూ బస్తీమే సవాల్ అంటున్నారు.


అనూరాధను ఆపగలరా?
(15 డివిజన్)

చిలకల సంఘం, అపోలో హాస్పిటల్, గుర్రాలమడుగు సంఘం, ఆదిత్యనగర్, సిఆర్‌పి డొంక. ఓటర్లు:3986; (జనరల్).

ఈ డివిజన్‌లో సిపిఎం గతంలో మూడుసార్లు గెల్చింది. మూడుసార్లూ ఉన్నం బసవయ్యే కౌన్సిలర్. ఈసారి ఆయన్ను ప్రక్కన పెట్టి, భవన నిర్మాణ కార్మిక సంఘ నేత, రాయపు శ్రీనివాసులుకు సిపిఎం టిక్కెట్ ఇచ్చింది. ఈయన బర్మా కాందిశీకుడు. నారు కృష్ణయ్య శిష్యుడు. ముక్కోపి, గతంలో ఈనాడు పత్రికా కార్యాలయంపై దాడి చేసిన అల్లరిమూకకు నాయకత్వం వహించిన వ్యక్తి. భూ ఆక్రమణలు చేసి, పెద్ద వాటా తానుంచుకొని మిగతాది పంచడంలో దిట్ట. అందువల్ల ఇటు సన్న జనంతో సంబంధం, అటు కావలసినంత ధన వనరులు వున్నాయి. తానుండేది సిపిఎంలో అన్నమాట మరచిపోయి, పాదాభివందనాల వంటి చీప్ ట్రిక్కులు చాలానే ప్రయోగిస్తున్నాడు.

బసవయ్యకు టిక్కెట్ రాలేదు కాబట్టి, ఆయన నుంచి లోపాయికారీ సహకారం అందుతుందనే నమ్మకంతో, దీన్ని తనకు సురక్షిత స్థానంగా ఎంచుకొని బరిలోకి దిగారు – తాళ్లపాక అనూరాధ. తెలుగుదేశం మేయర్‌గా ప్రకటింపబడిన అభ్యర్థిని కాబట్టి, డివిజన్‌లో గెలిచి తీరడం ఆమెకు తప్పనిసరి. తన భార్యను ఒక డివిజన్‌లో గెలిపించుకోవడం రమేష్‌రెడ్డికి పెద్ద విషయం కాదు. అయితే ఈ వార్త వ్రాసే సమయం వరకు బసవయ్య సహకారం అనూరాధకు లభించినట్లు కన్పించడం లేదు. పైపెచ్చు ఆమెను డివిజన్‌లోనే ఓడించామన్న ఘనత కోసం ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చాలా కష్టపడుతున్నాడు. సిపిఎం అభ్యర్థికి ఎంత ఖర్చయితే అంతా తాను పెట్టుకొంటానని హామీ ఇచ్చాడట. అయితే ఆయన ఆశ తీరడం అంత సులభం కాకపోవచ్చు. కానీ మొత్తం 50 డివిజన్లల్లోకీ అత్యంత కీలకమైన ఎన్నిక ఇక్కడే జరగబోతూంది.

తారువ ఇవ పేజీలో



ప్రజా సేవలోనూ 'డాక్టరే'

వ్యక్తిగా సౌమ్యుడు, ప్రజాసేవలో ఘటికుడు

కాంగ్రెస్, సిపిఎం బలపరచిన

10వ డివిజన్ సిపిఐ అభ్యర్థి

డాక్టర్ మారం సుధాకర్ గారిని

గెలిపించుకుందాం!

డాక్టర్ గెలుపు - 10వ డివిజన్ అభివృద్ధికి మలుపు


కంకి కొడవలి గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది: 24.09.2005

10వ డివిజన్ కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

Space Donated By N.Jagadeesh CPI Town Secretary

సుభాన్ గెలుపు - 13వ డివిజన్ ప్రగతికి మలుపు!



షేక్ సుభాన్

13వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి

సామాన్యుల ఆత్మీయ నేస్తం, అందరికీ అందుబాటులో వుండే

షేక్ సుభాన్

నెల్లూరు కార్పొరేషన్ 13వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముకుళిత హస్తాలతో మన ముందున్నాడు. ప్రజాసేవకు అవకాశం ఇవ్వమని అర్థిస్తున్నాడు. సుభాన్‌ను ఆశీర్వదిద్దాం; విజయీభవని దీవిద్దాం.

పోలింగ్ తేది: 24.09.2005

13వ డివిజన్ షేక్ సుభాన్ మిత్ర మండలి



ఇదే

మన ఎన్నికల గుర్తు

Sponsored By Sd. Ismail

నెల్లూరు మున్సిపోల్స్

[illegible]

అనంకు అనుకూలం

(41 డివిజన్)

బృందావనం, కాపువీధి, కటారి పాళెం, ములుమూడిబస్టాండ్, సుబేదారు పేట, ఆర్.ఆర్.స్ట్రీట్, బొగ్గుల వీధి, మండ పాల వీధి,రాయాజీవీధి(పార్ట్), తిప్పు రాజా వీధి(పార్ట్). ఓటర్లు: 4305; (జనరల్).

ఆనం వారి స్వంత డివిజన్. గతంలో ఒకసారి ఓడిపోయి, అవమానం మూట గట్టుకున్నారు. ఈసారి ఆ చేదు అనుభవం ఎదురు కాకుండా తమకనుకూలమైన ఇళ్లు మాత్రమే వుండేటట్లు డివిజన్ విభజన చేసుకొన్నారు. ఆనం జయకుమార్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి; ఆయనకు సరైన ప్రత్యర్థిని చూడడం తెలుగు దేశం తరం కాలేదు. పడవల కృష్ణమూర్తి అనే అభ్యర్థి వున్నాడు కానీ, నామకార్థమే.

ధర్మవరపుకు హ్యాట్రిక్ దక్కేనా?

(42 డివిజన్)

చిన్నబజారురోడ్డు, కోటమిట్టరోడ్డు, కామాటివీధి, నారాయణరావుపేట, గిడ్డంగి వీధి, సవరాల వీధి, కొరడావీధి, కుక్కల గుంట, రాజేంద్రనగర్, కంసాలివీధి, అగ్ని పేట. ఓటర్లు: 3497; (జనరల్).

స్వర్ణకారులు ఎక్కువగా వుండే డివి జన్ ఇది. గతంలో ఇక్కడ తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసి గెల్చిన స్వర్ణకారుడు ధర్మవరపు సుబ్బారావే మళ్లీ పోటీ చేస్తు న్నాడు. సుబ్బారావుకు మంచి గుడ్‌విల్ వుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముప్పసాని శ్రీనివాసులును ఈ ప్రాంత ఓటర్లు చీదరించుకొంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కన్నా బిజెపి అభ్యర్థి జగన్మోహనే, సుబ్బారావుకు మంచి పోటీనిస్తున్నాడు.

జెండావీధిలో ఎగిరేజెండా ఎవరిది?

(43 డివిజన్)

చిన్నబజారు రోడ్డు, కోటమిట్ట రోడ్డు, గర్ల్సివీధి, జెండాబెట్టు, బిఇడి కళా శాల రోడ్డు, వాటర్ ట్యాంకు ప్రాంతం, పానగల్ రాజా రోడ్డు (పార్ట్). ఓటర్లు: 5310; (బిసి జనరల్).

ముస్లింలు ఎక్కువ సంఖ్యలో వున్న డివిజన్. కాని బిసి కావడం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థి ఆసిఫ్‌పాషాకు డివిజన్‌లో మంచి పేరు లేదు. కమీషన్లు వసూలు చేసే వ్యక్తని అందరి నోటా వినిపిస్తున్నది. తెలుగుదేశం అభ్యర్థి మున్వర్‌కు డివిజన్‌లో 500పైగా స్వంత కుటుంబం ఓట్లున్నాయి. మాజీ కౌన్సిలర్,ఖుద్దూస్ సాహెబ్ కుమారుడు కావడం ప్లస్ పాయింట్.

హోరాహోరీ పోరు

(44 డివిజన్)

వాకర్స్‌రోడ్డు, మన్సూర్‌నగర్, ఖుద్దూస్‌నగర్, జీనియస్ స్కూల్ ప్రాంతం, విబిఎస్ కళ్యాణ మండపం, మెక్లిన్స్ రోడ్డు. ఓటర్లు: 3734; (జనరల్).

నెల్లూరు కార్పొరేషన్‌లో తతిమా వార్డులన్నిటి ఎన్నికా ఒక ఎత్తు; ఇది ఒక్కటే ఒక ఎత్తు. మాజీ మునిసిపల్ వైస్‌ఛేర్మన్ సయ్యద్ సందానిబాష, కాంగ్రెస్ టిక్కెట్ రాక, స్వతంత్రుడిగా పోటీ చేస్తున్నాడిక్కడ. అతన్ని ఓడించడానికి ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి చేయని ప్రయత్నం లేదు. తన పదవి, పలుకుబడి, పరువు, ప్రావీణ్యం సమస్తం పణంగా పెడుతున్నాడు అందుకోసం. ఈ మధ్యనే సిపిఎం నుంచి బహిష్కృతుడైన మార్కెట్ నాగేశ్వరరావును స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దింపిందీ ఆ ఉద్దేశంతోనే! నాగేశ్వరరావుకు ఇక్కడ కొన్ని ప్రాంతాలలో బలీయమైన అనుచర వర్గం వుంది. అవసరమైతే ఈ ఒక్క వార్డులో గెలుపు కోసం అరకోటి రూపాయలు వెదజల్ల గల్గిన స్థోమత వుంది. అదే సమయంలో పోలీసులు కూడా దగ్గరకు పోవడానికి జడుసుకొనే రీతిలో గత చరిత్రా వుంది. సందానికి వున్న ఏకైక అనుకూలత – ముస్లింలలో

ఎన్నికల సమీక్ష

(7వ పేజీ కొరవ)

మంచి పేరు. ఈ వార్డులో వారి జనాభాయే అధికం. కాంగ్రెస్ అభ్యర్థి మౌజు కూడా నాగేశ్వరరావుతో పోటీపడగల్గిన దిట్ట. తెలుగుదేశం అభ్యర్థి జాఫర్ పోటీ కేవలం నామకార్థం!

సమవుజ్జీల మధ్య సమరం

(45 డివిజన్)

పొర్లుకట్ట, గుండాల సుబ్బారెడ్డి తోట, మునిసిపల్ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, కోటమిట్ట (పార్ట్). ఓటర్లు: 3225; (బిసి జనరల్).

సమవుజ్జీల మధ్య సంకుల సమరం ఈ డివిజన్‌లో జరుగుతుంది. మాజీ కౌన్సిలర్ పడవల సుధాకర్ ఈ డివిజన్‌లో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాడు. తెలుగుదేశం తరపున 3టౌన్‌లో గతంలో రౌడీ పంచాయతీ చేసే దువ్వూరు చరతలపడుతున్నారు. పడవల సుధాకర్ చేసే పంచాయతీలు తెలియనివి కావు. వీరిద్దరి మధ్య కాంగ్రెస్ తరపున సీనియర్ కౌన్సిలర్ షఫీ పోటీ చేస్తున్నా ఎందుకో ఆయనలో ఆత్మవిశ్వాసం లేదు.

చంద్రకాంతులు

(46 డివిజన్)

తూకుమానుమిట్ట, మోడల్ స్కూల్, పొర్లుకట్ట, సుందరంవారి వీధి, శ్రీనివాస పురం. ఓటర్లు: 4428; (జనరల్).

సిపిఎంలో పట్టున్న నాయకుడు, పాత కౌన్సిలర్ పి.చంద్రారెడ్డి మళ్లీ పోటీ చేస్తున్నాడు. డివిజన్‌లో చంద్రారెడ్డి బాగా పాతుక పోయాడు. ఆయన్ను మోటుకోవడానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యువకుడు కాగితాల సుధాకర్ కష్టపడుతున్నాడు. కాని ఫలితముండేట్లు లేదు.

కమలం కళకళ

(47 డివిజన్)

రంగనాయకులపేట, కామాక్షినగర్, సంతపేట(పార్ట్), ఉప్పరపాళెం, పినాకినీ పార్కు ఏరియా. ఓటర్లు: 4042; (బిసి జనరల్).

బిజెపి కాస్తోకూస్తో బలమున్న డివిజన్ ఇది. గతంలో దువ్వూరు అరుణ ప్రాతినిథ్యం వహించినా ఆమె కాంగ్రెస్‌తో స్నేహం పెంచుకోవడంతో కట్‌చేసి పాత కాపు కప్పిర శ్రీనివాసులును నిలబెట్టారు. నామినేషన్ వేసిన రోజు నుంచి ఓటర్లు బిజెపిని చూడక శీనయ్యను వ్యక్తిగతంగా అభిమానిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అల్లం నరేంద్ర యాదవ్ స్థానికుడే. డబ్బు దస్కం వుండడంతో కలకలమే సృష్టిస్తున్నాడు. తెలుగుదేశం అభ్యర్థి బాపనపల్లి శ్రీనివాసులు ఇంకా డివిజన్‌లో వీధులు వెతుక్కొంటున్నాడు.

టిడిపికి గట్టి పునాది

(48 డివిజన్)

కపాడిపాళెం, ఎబిఎం కాంపౌండ్, తాలుకాఫీసు. ఓటర్లు: 4790; (ఎస్‌సి మహిళ).

తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట గోడ ఈ డివిజన్. గత పదేళ్లుగా తెలుగు దేశం అభ్యర్థే విజయం సాధిస్తున్నాడు. ఈసారి పాత కౌన్సిలర్ ధారా జయరాజ్ తన కుటుంబీకురాలు ధారా మరియమ్మను నిలబెట్టాడు. ప్రచారం జోరుగా వుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా అరవ శారదను ఆఖరు నిమిషంలో పెట్టింది. ఆమె ఇప్పుడే ప్రచారం ఆరంభించారు.

ఫయాజ్ కలకలం

(49 డివిజన్)

రైల్‌వీధి, గోపురం వీధి, గొల్లవీధి, ఇసుకడొంక, చిత్రకూటం, ముస్లిం వీధి. ఓటర్లు: 5563; (జనరల్).

ఈ డివిజన్ పూర్తిగా ముస్లింల పట్టున్న ప్రాంతం రంగనాయకులపేట పరిధిలోనిది. ప్రధాన పార్టీల అభ్యర్థుల కంటే ఇండిపెండెంట్ ఫయాజ్ బాష హడావుడే జాస్తిగా వుంది. సిపిఎం తరపున మాజీ కౌన్సిలర్ చాన్‌బాష పోటీలో వుంటే; ఆ పార్టీలో నుంచి బయటపడ్డ పఠాన్‌బాష తెలుగు దేశం అభ్యర్థి. పాత కౌన్సిలర్ మునాఫ్ ఇండిపెండెంట్‌గా రంగంలో వున్నాడు. పోటీ చేసే అభ్యర్థులంతా ముస్లింలే.

పసుపు పచ్చని ఫలితం

(50 డివిజన్)

గాంధీ గిరిజన కాలనీ, మిల్లర్స్‌డైరీ, సాలుచింతల ప్రాంతాలు. ఓటర్లు: 4270; (ఎస్‌టి జనరల్).

ఈ డివిజన్‌లో తెలుగుదేశం అభ్యర్థి సుబ్బయ్య ఎరుకుల కులస్థుడు. వెంకటేశ్వరపురంలో చికెన్‌షాపు నడుపుతున్నాడు. సాధారణంగా ఎస్‌టి డివిజన్లలో పోటీచేసే అభ్యర్థులకు డబ్బుకు లోటుంటుంది. సుబ్బయ్య ఆ లోటే కనపడకుండా చేస్తున్నాడు. తెలుగు దేశానికి గట్టిపట్టుంది ఈ ప్రాంతంలో. సిపిఎం తరపున పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శీను నూనూగు మీసాల యువకుడు, లైన్‌మెన్‌గా ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడు. అయినా ఫలితం పసుపుపచ్చగా వుండేట్లుంది.

ప్రభంజనం

మొదటి పేజీ కొరవ

కాంగ్రెస్ పక్షాన మాగుంట శ్రీనివాసులురెడ్డి, పార్వతమ్మలు గట్టిగానే పని చేస్తున్నారు. అభ్యర్థులకు డబ్బు దస్కం లోటు లేకుండా చూస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా కాంగ్రెస్ గెలిచే అవకాశం వుందీ అంటే అది కావలి మాత్రమే అనే అభిప్రాయాన్ని ప్రచారంలోకి తెచ్చుకోగలిగారు. అయితే మొదట మొదట శీనయ్యతో కలిసి పనిచేయడానికి వుత్సుకత చూపిన యానాదిరెడ్డి, యానాదిశెట్టి లిరువురూ ఇప్పుడు కొంత వెనుకడుగు వేస్తున్నారని వార్తలొస్తున్నాయి. వారిద్దరినీ విశ్వాసంలోకి తీసుకుని, వంటేరు నిలబెట్టిన అభ్యర్థులను తమకు అనుకూలంగా మలుచుకోగలిగితే, జిల్లాలో కాంగ్రెస్ పరువు నిలబడుతుంది.

మరవలేం... కృష్ణమూర్తి!



వారణాశి కృష్ణమూర్తి
(మేనేజర్ - జమీన్‌రైతు)
ప్రథమ వర్ధంతి
(19-09-2005)
సందర్భంగా
స్మృత్యంజలి ఘటిస్తూ...
-జమీన్‌రైతు కుటుంబం


జై తెలుగుదేశం జై ఎన్టీఆర్ జై చంద్రబాబు








నెల్లూరు కార్పొరేషన్ 43వ డివిజన్
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, స్నేహశీలి,
ఉత్సాహవంతుడు, కార్యదీక్షాపరుడైన
షేక్ మున్వర్ గారి
సైకిల్ గుర్తుపై మీ ఓటు ముద్రవేసి
అఖండవిజయం చేకూర్చ ప్రార్థన.



ఇదే మన ఎన్నికల గుర్తు

పోలింగ్ తేది: 24.09.2005

షేక్ మున్వర్
43వ డివిజన్
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

Sponsored By Janda Street Shuttle Club

ద్వితీయ వర్ధంతి



శ్రీమతి ఖాసిం బీబి
W/o లేట్ మహబూబ్ సాహెబ్
మరణం : 14.9.2003
అమ్మా నీవు మాకు దూరమై
అప్పుడే రెండేళ్లయ్యాయి.
ఎన్నేళ్లు గడిచినా
ఎద పొరల్లో నీ జ్ఞాపకాలు
నా హృదిలో గిలిగింతలు పెడుతున్నాయి
నీ ప్రేమ, ఆప్యాయతలు
ఈ జన్మలో మరువలేనమ్మా.
... అల్లూరు రహీం
సబ్‌ఎడిటర్, జమీన్‌రైతు
(కుమారుడు)


శ్రీమతి సోనియాగాంధీ

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి

శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

శ్రీమతి మాగుంటపార్వతమ్మ

కావలి టౌన్ 28వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ, వార్డు ప్రజలకు అందుబాటులో వుంటూ ఎల్లవేళలా ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తాను. మాగుంట కుటుంబీకుల ఆశీస్సులతో ఎన్నికలలో పోటీ చేస్తున్న నన్ను ఆదరించి హస్తం గుర్తుపై మీ పవిత్రమైన ఓటు ముద్రవేసి గెలిపించ వలసినదిగా ప్రార్థన.


ఎన్నికల గుర్తు

పోలింగ్ తేది: 24.09.2005

సదా మీ సేవలో...
పేరం వెంకటేశ్వర్లు
28వార్డు కాంగ్రెస్ అభ్యర్థి



ప్రజా జీవితాలతో చెలగాటమాడే వాళ్లు రంగంలో వున్నారు!

ఇంతకన్నా మంచోళ్లు లేరా?

(31 డివిజన్)

నేతాజీనగర్ (పార్టీ), ప్రగతినగర్, గౌతమ్ నగర్, దొంగలబావి సత్రం, లేక్‌వ్యూ కాలనీ(పార్టీ). ఓటర్లు: 6177; (బిసి మహిళ).

మాస్ ఎక్కువ, క్లాస్ తక్కువ. ఓటర్లంతా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చేరిన వారు. తెలుగుదేశం అభ్యర్థిగా ఈ ప్రాంత మాజీ కౌన్సిలర్ మెట్టు రవి భార్య మెట్టు సుజాతకు టిక్కెట్ ఇచ్చారు. అంతా రిఫ్ ర్యాఫ్ కట్టు. కాంగ్రెస్ టిక్కెట్ పొందిన షాలిని భర్త బర్నా కూడా రౌడీ చట్టం మనిషే. సుజాత స్థానికురాలు, షాలిని స్థానికేతరి.

ప్రచారంలో అల్లూరీయులు!

(32 డివిజన్)

పోస్టల్ కాలనీ (పార్టీ), జడ్పీ కాలనీ, లేక్‌వ్యూ కాలనీ(పార్టీ), లక్ష్మీనరసింహపురం. ఓటర్లు: 7395; (జనరల్).

ఉద్యోగస్తులు, క్లాస్ జనం జాస్తి. తెలుగుదేశం అభ్యర్థి చమర్తి రవికుమార్ ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశాడు. అభ్యర్థి దొరకక చివరి క్షణంలో ఆయనకు టిడిపి టిక్కెటిచ్చింది.

కాంగ్రెస్ అభ్యర్థి నెల్లూరు మదన్ మోహన్‌రెడ్డికి అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి రెకమెండేషన్‌తో బిఫారం ఇచ్చారు. బాగా డబ్బుంది. ప్రచారం డాబుగా చేస్తున్నాడు. అయితే స్థానికుల కంటే, అల్లూరు జనమే కన్పిస్తున్నారు ఆయన వెంట!

ప్రతిష్ట కోసం శ్రీధర్‌రెడ్డి పోరాటం

(34 డివిజన్)

కలెక్టర్ బంగ్లా, నీలగిరి సంఘం, డికెడబ్ల్యు కాలేజి పరిసర ప్రాంతాలు. ఓటర్లు: 3498; (జనరల్).

ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు పోటీ చేస్తున్నాడు. ఇటు పనబాక, అటు ఆనం, మధ్యలో ఆదాల వర్గాలకు సమన్వయకర్తగా పనిచేస్తున్న మిలిటెంట్ కాంగ్రెస్‌వాది కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి శిష్య పరమాణువు. వాస్తవానికి శ్రీధర్ మరొక శిష్యుడు - మందా బాబ్జీ ఈ వార్డుపై ఆశ పెట్టుకొని చాలా రోజుల నుంచి పనిచేస్తున్నా అదృష్టం కలిసి రాలేదు. ముందీ వార్డులో టిడిపికి అభ్యర్థి దిక్కులేదు. ఆమని గార్డెన్ రెస్టారెంట్ అధినేత, మాజీ కౌన్సిలర్ నూనె మల్లికార్జున యాదవ్ టిడిపి అభ్యర్థిగా రంగంలోకి దిగడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఆరునూరైనా, నూరు ఆరైనా ఈ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం తన ఉనికికి తప్పనిసరి అన్న పట్టుదలతో, కష్టపడుతున్నాడు శ్రీధర్‌రెడ్డి.

సురేష్‌కు వన్‌వే

(35 డివిజన్)

ఫత్తేఖాన్‌పేట, పెన్షన్ కాలనీ, తిరుసుపేట, కొండదిబ్బ, విక్టోరియా గార్డెన్స్. ఓటర్లు: 5391; (జనరల్).

కాంగ్రెస్ పక్షాన పార్టీ అధికార ప్రతినిధి పిండి సురేష్ పోటీ చేస్తున్నాడు. బలిజ కులస్తులు ఈ ప్రాంతంలో ఎక్కువ. 'గాదంశెట్టి' వారిని గత వారమే ఆనం రామనారాయణరెడ్డి అనునయించడంతో పాటు, టిడిపిలో వుండిన అరిగెల కోదండరామయ్యను రెచ్చగొట్టి పోయాడు. దానితో పిండి సురేష్‌కు వన్‌వే ట్రాఫిక్ అయిపోయింది.

ఆయనపై తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి రెకమెండేషన్ క్యాండిడేట్, చెంగల్పట్టు శేఖర్ పల్లెకాపు. ఈయన కులస్తులు ఈ డివిజన్‌లో కొంతమంది వున్నా ఫలితాన్ని తారుమారు చేయగల శక్తి వీరికైతే లేదు.

చాట్లకు టిడిపి ముడుపు

(36 డివిజన్)

బ్రాహ్మణవీధి, రాజాగారి వీధి, మూలాపేట(పార్ట్). ఓటర్లు: 5395; (జనరల్).

కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ నగర అధ్యక్షుడు చాట్ల నరసింహారావు పోటీ చేస్తున్నారు. ఆనం సంస్థానానికి మహా మంత్రి తిమ్మరసు వంటివాడు. 1981 నుంచి మునిసిపల్ రాజకీయాలలో తల పండిన వాడు. అయినా, పోయినసారి ఓటమి ఎదురైంది; ఆ పరాభవం మళ్లీ ఎదురు కాకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకొంటున్నాడు. తన వార్డులో అంతా తన కుల పోళ్లే వుండేటట్లు, విభజన సమయంలో గీతలు గీసుకొన్నాడు.

ఈయన ప్రత్యర్థి మెట్టు సురేష్ బెస్త కులస్థుడు. 'చాట్ల' ముందు చాలడం లేదు. 'చాట్ల'కు టిడిపి ముడుపుకట్టి సమర్పిస్తున్న డివిజన్‌గా దీన్ని పేర్కొనాలి. అంత సులువుగా గెలుపు కట్టబెడితే ఎట్లా అని, మాజీ మునిసిపల్ రెవెన్యూ అధికారి హుమయూన్ స్వతంత్ర అభ్యర్థిగా గడబిడ సృష్టిస్తున్నాడు.

నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల సమీక్ష

భలే అభ్యర్థులు

(37 డివిజన్)

పల్లిమిట్ట, లాలాతోట, శివాలయం వీధి, రామిరెడ్డిబంగ్లా. ఓటర్లు: 3708; (జనరల్).

ఈ డివిజన్‌లో రెండు పార్టీలూ ప్రజా జీవితాలతో చెలగాటమాడే వ్యక్తులను రంగంలోకి దింపడం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్, మార్కెట్ నాగేశ్వరరావు శిష్యుడు. రౌడీ చట్టంగా వుండేవాడు. వాస్తవానికి ఓటర్లు ఇతన్ని చూసి దడుచుకొనే పరిస్థితి. తెలుగుదేశం అభ్యర్థి రూప్ కుమార్ యాదవుడు. ఈ కులస్తుల ఓట్లెక్కువ ఈ డివిజన్‌లో. యువకుడైన రూప్ కుమార్ సింగిల్ నెంబర్లాట నిర్వాహకుడు. ఆ దబ్బే ఎన్నికలకు ఖర్చు పెడుతున్నాడు.

శైలజ ముందడుగు

(38 డివిజన్)

శోధన్‌నగర్(పార్ట్), వహాబ్‌పేట, సోమశేఖరపురం, వైఎంసిఏ మైదానం. ఓటర్లు: 4170; (జనరల్ మహిళ).

ఈ డివిజన్‌లో పాత ప్రత్యర్థులు మాజీ కౌన్సిలర్ పులిమి శైలజ కాంగ్రెస్ పక్షాన, కరణం సుభాషిణి బిజెపి పక్షాన రంగంలో వున్నారు. ప్రచారంలో దూసుకపోతున్న వీరి ముందు తెలుగుదేశం అభ్యర్థి పి.మంజుల వెనుకబడి పోతున్నది. కాంగ్రెస్ గెలిస్తే, గెలిస్తే శైలజను మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేయవచ్చునన్న ప్రచారం వుంది.

జరీనావైపే ముస్లింల మొగ్గు

(39 డివిజన్)

చేపలమార్కెట్, దాడివారి వీధి, పానగల్‌రాజా రోడ్డు(పార్ట్), హాల్తాలీమ్ మసీదు వీధి, కుమ్మరివీధి, షాదీమంజిల్ రోడ్డు. ఓటర్లు: 3705; (జనరల్ మహిళ).

90 శాతం మంది ముస్లిం జనాభా వున్న ఈ డివిజన్‌లో ఇండిపెండెంట్ జరీనా సుల్తానా హవా వీస్తున్నది. ఎంఎ చదివిన విద్యాధికురాలామె. ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి నీవే మేయర్ అభ్యర్థివని - లేనిపోని ఆశలు రేకెత్తించి, చివరలో మాజీ కౌన్సిలర్ సల్మాబషీర్‌కు - పనబాక రెకమెండేషన్‌తో టిక్కెట్ ఇచ్చాడు. జరీనా సంప్రదాయబద్ధంగా చేస్తున్న ప్రచారం - వారి కుటుంబానికి వున్న మంచిపేరు ముందు, సల్మా బషీర్ సోదిలో కూడా లేదు. టిడిపి అభ్యర్థి నజీమాలో కూడా ఉత్సాహం లేదు.

పుట్టావారి ధీమా


(40 డివిజన్)

లీలామహల్ రోడ్డు, జడ్పీ ఆఫీసు రోడ్డు, ఏసి మార్కెట్, మండపాలవీధి, యద్దలవారివీధి, దండువారి వీధి, చాకలివీధి. ఓటర్లు: 5414. (జనరల్).

నగరంలో చాలా వీధులకు విస్తరించిన ప్రాంతం. కాంగ్రెస్ అభ్యర్థిగా పాత కాపు పుట్టా రామకృష్ణారెడ్డి పోటీలో వున్నాడు. ప్రచారం జామ్‌జామ్‌గా చేస్తున్నాడు. టిడిపికి అభ్యర్థి దొరకక ఆలస్యంగా పెట్టిన ఊతుకోట జనార్దనాచారి గట్టిగానే ప్రచారం చేస్తున్నాడు. బిజెపి తరపున మువ్వల రాంబాబు తన శక్తి మేర డివిజన్‌లో తిరుగుతున్నాడు. పుట్టాలోని ధీమా మిగతా ఇద్దరిలో కనపడడం లేదు.

తొరవ 6వ పేజీలో

ప్రజల మనిషికి పట్టాభిషేకం చేద్దాం!



మనలో ఒకడు
మనందరి వాడు
మంచి, చెడ్డలు చూసేవాడు
బడుగు జీవితాల్లో
వెలుగులు నింపిన వాడు
నాయకునిగా వన్నె కెక్కినవాడు
అభివృద్ధికి ఆమడదూరంలో వున్న
44వ డివిజన్‌ను అభివృద్ధి చేసే
సత్తా వున్న వాడు
శ్రీ పసుపర్తి నాగేశ్వరరావు (PNR)ని
ప్రజాప్రతినిధిగా పట్టాభిషేకం చేద్దాం!
పేద ప్రజల బలం చాటుదాం!

పి.నాగేశ్వరరావు (PNR)
44వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి



ఓడ గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది:
24.09.2005

44వ డివిజన్ PNR అభిమానులు

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దర్గామిట్ట, నెల్లూరు -4. ఫోన్: 2322016



తేది:4.10.2005 నుండి తేది:12.10.2005 వరకు జరగబోవు "శరన్నవరాత్రోత్సవములు" సందర్భంగా "నిత్యపూజలకు"గాను

సహస్రనామము	- 10రోజులు	రూ.200-00
శ్రీదేవి ఖడ్గమాల	- 10రోజులు	రూ.100-00
అష్టోత్తరము	- 10రోజులు	రూ. 50-00
సామూహిక నవావరణం	- ఒక్కరోజు	రూ.600-00

ఉ॥ 7 గం॥ నుండి 9 గం॥వరకు

చెల్లించి శ్రీఅమ్మవారి పూజలో పాల్గొని భక్తులు శ్రీ అమ్మవారి అనుగ్రహమును పొందవలెనని కోరుచున్నాము.

రత్నం సుందర రాజు, M.Com., ధర్మకర్త — భవదీయులు — యం.సుబ్రమణ్యం రాజు, సహాయ కమీషనర్ & కార్యనిర్వహణ అధికారి

గమనిక: 1) సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే చేయు శ్రీ అమ్మవారి "మహాభిషేకము" తేది: 12-10-2005. "విజయదశమి" వేకువన 4 గం॥లకు జరుపబడును. కావున చేయించదలచిన భక్తులు దేవస్థానము కార్యాలయము నందు రూ.150/-లు ముందుగా చెల్లించి రశీదు పొందవలెను. అభిషేకమునకు కావలసిన పూజా సామగ్రి భక్తులే తెచ్చుకొనవలెను. 2) శ్రీ అమ్మవారికి భక్తులు సమర్పించు చీరలు - రవికలు ప్రతిరోజు ఉ॥ 9 గం॥ల నుండి మరియు సా॥ 6 గం॥ల నుండి బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. 3) అమ్మవారికి సమర్పించు కానుకలు దేవస్థానం కార్యాలయములో చెల్లించి రశీదు పొందగలరు. 4). అలయ సహాయ కమీషనర్ వారి అనుమతి లేని ప్రకటనలకు దేవస్థానం బాధ్యత వహించదు.

ఇంటిపోరుతో వీధిన పడిన ఆనం అంతరంగికుడు

ఊటుకూరు వారి గుత్తసొత్తు

(16 డివిజన్)

కొత్తమిట్టపాళెం, యుకోనగర్, ఆకుతోటహరిజనవాడ, బలరామ్‌నగర్, కృష్ణా అవెన్యూ, హరనాథపురం (ఎక్స్). ఓటర్లు: 2853; (ఎస్‌సి పురుషులు).

ఊటుకూరు లక్ష్మయ్య ఒకటికి మూడుసార్లు గెల్చిన డివిజన్. అయితే ఒక హత్య కేసులో జీవిత ఖైదు పడడంతో, జైలులో చిక్కుక పోయాడు. లక్ష్మయ్య జైలు నుంచి ఇచ్చిన సూచన ప్రకారమే – ఊటుకూరు కేశవరావును కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టాడు వివేకా!

ఆకుతోట హరిజనవాడలో ఊటుకూరు కుటుంబాన్ని అధిగమించి పోవాలన్నది – పాముల రమణయ్య జీవిత లక్ష్యం. తెలుగుదేశం పదేళ్లు అధికారంలో వున్నా అది వీలుకాలేదు. ఇప్పుడు లక్ష్మయ్య జైలులో, ఆదిమూర్తి పుట్టెడు కష్టాల్లో వున్నాడు కాబట్టి ఈసారైనా గెల్చి, తన పంతం నెగ్గించుకోవాలని శతథా ప్రయత్నిస్తున్నాడు పాముల రమణయ్య.

హరనాథపురం వాసులు మెచ్చే మగువ ఎవరో?

(17 డివిజన్)

హరనాథపురం, కొండాయపాళెం, వసంతోపు, ఇన్‌ఫ్యాంట్‌జీసెస్ స్కూల్, ఇస్కాన్‌సిటీ. ఓటర్లు: 5019; (జనరల్ మహిళ).

తెలుగుదేశం అభ్యర్థి అంచాల వాణి– హరనాథపురం వాసి. బలిజ కులస్థురాలు. ఈ కుటుంబాలు ఈ ప్రాంతంలో జాస్తి. బుర్రా మాధవి కూడా హరినాథపురం వాసే. సిపిఎం తరపున తొలి ఆరంగేట్రం. ఈ డివిజన్‌లో సిపిఎం తప్పెట్ల మోతను ఈ ప్రాంతీయులు భరించ లేకున్నారు.

అయితే కాంగ్రెస్ కుటుంబీకురాలు అల్లూరు నిర్మల, స్వతంత్రురాలుగా పోటీకి దిగారు. ఆమె కొండాయపాళెం వాసిని. ప్రధాన పార్టీల అభ్యర్థినులిద్దరూ హరనాథపురం వాసులు కాబట్టి, ఎక్కువ ఓట్లుండేది కొండాయపాళెం ప్రాంతం కాబట్టి తనకు అవకాశం ఎక్కువన్నది ఆమె ధీమా! ఆమె మరికొంచెం పుంజుకొంటే – సిపిఎం పోటీ నామమాత్రమై, పోటీ ఆమెకు, తెలుగుదేశానికి మధ్య కేంద్రీకృతం కావచ్చు.

రైలుకట్టకావల కాంగ్రెస్ విలవిల!

రైలు కట్టకు తూర్పుగా వుండే ఈ 17 డివిజన్‌లలో పరిస్థితిని విహంగ వీక్షణం చేస్తే – ఒక్క రామచంద్రయ్యనాయుడు కోడలున్న డివిజన్‌లో తప్ప మరెక్కడా కాంగ్రెస్ పటిష్టంగా కన్పించడం లేదు. కాలు నేల మీద పెట్టి స్థిరపడలేని ఇబ్బందులతో విలవిలలాడి పోతున్నది. ఇంత పెద్ద ప్రాంతంలో గెలుపు అవకాశాలు లేకుండా పోవడం వారి మేయర్ అవకాశాలనే ప్రశ్నార్థకం చేస్తున్నది.

పార్టీ నిబద్ధతకు, క్రమశిక్షణకు పేరుపడిన సిపిఎం పార్టీలో తిరుగుబాటు, టిక్కెట్ రాలేదని రెబల్‌గా నామినేషన్లు, రాత్రికి రాత్రి పార్టీ మారి తెలుగుదేశం నుంచి పోటీ చేయడం వంటి పరిణామాలు ఈ 17 డివిజన్‌లలో కన్పించడం – ఆశ్చర్యకరమైన పరిణామాలు. కాంగ్రెస్, తెలుగుదేశంలతో తమ పార్టీ ఒకటి కావడం పట్ల సిపిఎం ఎంతవరకు ఆత్మపరిశీలన చేసుకొంటుందో వేచి చూడాలి.

ప్రచారార్భాటంతో ఆకట్టుకోవడం కష్టం

(18 డివిజన్)

జేమ్స్ గార్డెన్, వెంకటరామాపురం, రామ్మూర్తినగర్(పార్ట్), బృందావనం, పొగతోట. ఓటర్లు: 4223; (బిసి జనరల్).

బిజెపి ఉనికి ఎంతోకొంత వున్న డివిజన్లు నగరంలో చాలా కొంచెం. అందులో ఇదొకటి. కె.సి.రఘునాథరాజు, తతిమా ఇద్దరితో పోటీపడి ప్రచారం చేస్తున్నాడు. అయితే ఓటర్ల దృష్టిలో ఎంతవరకు పడతాడో తెలియదు. గతంలో రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన చక్రవర్తిని ఈసారి తమ అభ్యర్థిగా రంగంలోకి దింపింది కాంగ్రెస్ పార్టీ. తెలుగుదేశం తరపున వొట్టూరి సంపత్‌రాజు పోటీకి దిగాడు. విద్యాధికులు, డాక్టర్‌లు, లాయర్లు, సంపన్నులు అధికంగా వుండే ప్రాంతం. ప్రచారార్భాటంతో వారిని ఆకట్టుకోవడం కష్టం. వ్యక్తిగతంగా మెప్పింప జేస్తేనే ఒప్పుకొంటారు.

సూళ్లూరు స్పీడ్ కొనసాగేనా?

(19 డివిజన్)

రామ్మూర్తినగర్ (పార్ట్), రామలింగాపురం, ముత్యాలపాళెం, రామిరెడ్డి కాలువ, రామ్మూర్తినగర్. ఓటర్లు: 4683; (జనరల్ మహిళ).

మాజీ కౌన్సిలర్ సూళ్లూరు దేవరాజులు భార్య రమాదేవి తెలుగుదేశం అభ్యర్థిని; దేవరాజులుకు ఈ వార్డులో పలుకుబడి, పరిచయాలు జాస్తి. చొరవగా, చనువుగా దూసుక పోతున్నాడు. కాంగ్రెస్ అభ్యర్థిని, సౌభాగ్యమ్మ చాలా బలహీనురాలు. పేరుకే పోటీ అన్నట్లుంది – పరిస్థితి.

ఎన్నికల సమీక్ష

(5వ పేజీ కొరవ)

గౌడ్ – యాదవ్‌లలో గెలిచే దెవరు?

(20 డివిజన్)

బట్వాడిపాళెం, టెక్కేమిట్ట, మాగుంట లేఔట్, లెక్చరర్స్ కాలనీ. ఓటర్లు: 3779; (బిసి జనరల్).

ముప్పాతిక భాగం క్లాస్, పాతిక భాగం మాస్ ఓటర్లున్న ఈ వార్డులో – టిడిపి అభ్యర్థి బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్, పాలుబోయిన సుధాకర్ యాదవ్‌లు నానా తిప్పలు పడుతున్నారు. బుర్రాకు మంచి వ్యక్తిగా పేరు, యాదవ్‌కు ఆ గుడ్‌విల్ లేదు. అయితే ఎన్ని లక్షలైనా ఖర్చు పెట్టగల స్థోమత వుంది. ఆనం బ్రదర్స్‌లో ఒకరికి 15 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం చేసినందు వల్లనే టిక్కెట్ వచ్చిందని ప్రచారం జరుగుతుంది. అయితే అన్ని చోట్లా డబ్బు పనిచేయదు కదా? అందువల్లే బుర్రా జరజర ప్రాకేస్తున్నాడు.

స్తబ్దుగా వుంది

(21 డివిజన్)

మాగుంట లేఔట్(పార్ట్), రవీంద్ర నగర్, ఉమ్మారెడ్డిగుంట(పార్ట్), ఎన్జీఓ కాలనీ, ఆనందనగర్. ఓటర్లు: 3962; (ఎస్‌సి మహిళ).

ఉద్యోగస్తులు, కార్మికుల సమాహారం ఈ డివిజన్. ఎస్‌సి జనాభా జాస్తి. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న వేల్పుల రజని, సిపిఎం తరపున పోటీ చేస్తున్న మాదాల ఇందిరమ్మ రాజకీయాలకు కొత్త. ప్రచారం సాధారణ స్థాయిలోనే జరుగుతున్నది. ఎర్రజెండా కన్నా పసుపు జెండానే జనం ఇష్టపడుతున్నారు.

డబ్బున్న వారి మధ్య పోటీ!

(22 డివిజన్)

ఉమ్మారెడ్డిగుంట (పార్ట్), భక్తవత్సల నగర్ (పార్ట్). ఓటర్లు: 4684; (జనరల్).

ఇది సర్వేపల్లి నియోజక వర్గంలోని డివిజన్. తనకు రాజకీయ పునరావాసం కల్పించి, ఆపదలో ఆదుకొన్న నేదురుమల్లి జనార్దనరెడ్డి గారిని నట్టేట ముంచడానికి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి చూపించిన కుంటిసాకు – ఈ డివిజన్‌లోని కాంగ్రెస్ అభ్యర్థిత్వమే. కాంగ్రెస్‌తో ఏ సంబంధమూ లేని, వీరారెడ్డి అనే మాజీ కమ్యూనిస్టును కాంగ్రెస్ తరపున నిలబెట్టారు. తెలుగుదేశం నగర అధ్యక్షుడు కిలారి వెంకటస్వామి నాయుడి సామ్రాజ్యం ఇది. తన అన్న తిరుపతి నాయుడ్ని నిలబెట్టాడు. అభ్యర్థులిద్దరికీ డబ్బుకు లోటు లేదు. అయితే తిరుపతి నాయుడ్ని ఆయన కుటుంబీకులే వెనక నుంచి వెన్నుపోటు పొడుస్తున్నారన్న వదంతి వ్యాప్తిలో వుంది. మరొక ప్రక్క తెలుగుదేశం రెబల్‌గా, ఆంధ్రజ్యోతి విలేకరి మల్లికార్జున పోటీ చేస్తున్నాడు. ఈ రెండు చీకాకులు తప్పించుకో గల్గితే, తెలుగుదేశం పరిస్థితి మెరుగౌతుంది.

జోరుమీదున్న కిలారి

(23 డివిజన్)

భక్తవత్సలనగర్(పార్ట్), రాజు కాంప్లెక్స్, అనగుంట, కళ్యాణినగర్, జనశక్తి నగర్, వేదాయపాళెం, అరుంధతీయ పాళెం. ఓటర్లు: 6053; (జనరల్).

కిలారి వెంకటస్వామి నాయుడి స్వంత డివిజన్; పాత కౌన్సిలర్‌గా ప్రతి వీధిలో ఏదో ఒక పనిచేసి వుండడంతో, ఓటర్ల వద్దకు ధైర్యంగా వెళ్లగల్గుతున్నాడు. స్థానిక కాంగ్రెసీయుడు నరేంద్రకు టిక్కెట్ ఇచ్చి వుంటే పోటీ రంజుగా వుండేది. కాని ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి అనవసరపు భేషజాలకు పోయి, నరేంద్రకు బదలుగా దిలీప్‌రెడ్డి అనే అనామకుడ్ని రంగంలో దింపాడు. పాపమా పిల్లవాడికి ఓట్ల సంగతి దేముడెరుగు, ప్రక్కన నిలబడడానికి మనిషి లేడు. నరేంద్ర స్వతంత్రుడిగా పోటీలో వుండబట్టి సరిపోయింది కాని, లేకుంటే ఇక్కడ వెంకటస్వామి నాయుడి గెలుపు ఈ పాటికే ఖరారైపోయి వుండేది.

పాటల శీనయ్య పలుకుబడి పనిచేస్తుంది

(24 డివిజన్)

పడారుపల్లి, వికలాంగుల కాలనీ, సుందరయ్య కాలనీ, ఆటోనగర్, డ్రైవర్స్ కాలనీ, ఉడ్‌కాంప్లెక్స్. ఓటర్లు: 4372; (జనరల్ మహిళ).

ఈ డివిజన్‌లో ఎర్రజెండా రెపరెపలాడుతుంది. సిపిఎం నాయకుడు పాటల శీనయ్య ఇక్కడి పేదల కోసం ప్రభుత్వ భూమి ఆక్రమించి, దగ్గరుండి పంచడం; కొళాయిలు, రోడ్లు వేయించడం అందుకు కారణమంటున్నారు.

ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్న షేక్ షాహినాకు మంచి వర్కర్‌గా పేరుంది. తెలుగుదేశం అభ్యర్థిని పి.ప్రభావతి పడారుపల్లిలో చౌకధరల దుకాణం డీలరు. ఆమె ఖర్చు పెడ్తున్న డబ్బంతా తమ మీద సంపాదించిందనేనని జనం మెటికలు విరుస్తున్నారు.

మాదాలకు మంచిపోటీ

(25 డివిజన్)

రామచంద్రారెడ్డినగర్, మహాత్మా గాంధీ నగర్, వెంకటరెడ్డినగర్. ఓటర్లు: 6007; (బిసి జనరల్).

సిపిఎంకు గట్టి పట్టున్న డివిజన్. ఇదివరకు మాదాల వెంకటేశ్వర్లు, దిల్షాద్ ఆ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహించారు. అయితే దిల్షాద్ మీద జనానికి అసంతృప్తి దానితో ఈసారి మాదాల వెంకటేశ్వర్లును మళ్లీ నిలబెట్టారు.

తెలుగుదేశం పార్టీ తరపున జి.ఎల్లయ్య పోటీ చేస్తున్నాడు. డబ్బున్నవాడు, బాగా ఖర్చుపెడు తున్నాడు. గాంధీ నగర్, వెంకటరెడ్డి నగర్‌లలో ఇతడికే ఆదరణ వుంది; కాని రామచంద్రారెడ్డి నగర్ మాదాలను ఆదుకొంటున్నది.

ఇండిపెండెంట్ చీకాకు

(26 డివిజన్)

జ్యోతినగర్, టీచర్స్‌కాలనీ, త్యాగరాయనగర్, చంద్రమౌళినగర్. ఓటర్లు: 5725; (బిసి మహిళ).

ముత్తరాశులు, ముస్లింలు, వడ్డెర జనాభా జాస్తి. తెలుగుదేశం పార్టీ తరపున మాజీ కౌన్సిలర్ భువనగిరి మధు సతీమణి జ్యోతి పోటీ చేస్తున్నది. ప్రచారంలో దూసుక పోతూంది. కాంగ్రెస్ అభ్యర్థిని సుభాషణమ్మకు, బిజెపి అభ్యర్థిని మొగరాల శోభతో పాటు సన్నపురెడ్డి సుబ్బారెడ్డి నిలబెట్టిన ఇండిపెండెంట్ అభ్యర్థి హేమలతతో చికాకులు తప్పడం లేదు.

అన్నదమ్ముల సవాల్

(27 డివిజన్)

చంద్రమౌళినగర్, సావిత్రినగర్, రిత్విక్ ఎన్‌క్లేవ్, గాయత్రినగర్, పోలీసు కాలనీ, ఎసిస్టేడియం. ఓటర్లు: 5669; (జనరల్):

ఆనం వివేకానందరెడ్డికి అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్డు. ఆయనకు ఆంతరంగికుడైన ఆయిల్‌మిల్ పెంచలరెడ్డి అనవసరంగా పోటీకి దిగాడిక్కడ. ఆయనకీ ప్రాంతంలో పరిచయాలు శూన్యం. ఇంతకాలం రాజకీయ సంబంధాలు నెరపింది, ఆయన అన్న సుబ్బారెడ్డి. తమ్ముడు తన పరిధిలోకి రావడంతో అలిగి, సుబ్బారెడ్డి రెబల్‌గా నిలబడ్డాడు. ఈ ఇంటి పోరు పెంచలరెడ్డిని వీధిన పడేసింది. మరొక స్వతంత్ర అభ్యర్థి కెవి రాఘవరెడ్డి – రాజరాజేశ్వరమ్మ పేరు చెప్పి, ఆడవారిని మొగమాట పెడుతున్నాడు. తెలుగుదేశం అభ్యర్థి, కోమిట్ల బస్ సర్వీస్ యజమాని ఎం.శ్రీధర్‌రెడ్డి. తన ఆంతరంగికుడి ఇక్కట్లు తీర్చడం చేతకాక, శ్రీధర్‌రెడ్డి మీదకు పోలీసును ఉసిగొల్పుతున్నాడు వివేకానందరెడ్డి. ఈ చీకాకులు చాలవన్నట్లు బిజెపి అభ్యర్థి రాజేష్ ప్రచారాడంబరంతో హడలెత్తిస్తున్నాడు. ఇక్కడ పోటీ ఎవరి మధ్యన వుందో చెప్పడం కూడా కష్టమే.

కొరవ 10వ పేజీలో

వార్డు అభివృద్ధికి అంకితమైన సయ్యదున్నీసా బేగం!



కావలి మునిసిపల్ కౌన్సిల్‌లో 13 వార్డుకు ప్రాతినిధ్యం వహించి వార్డును సమగ్రంగా అభివృద్ధి పరచడంలో నిరంతరం కృషి, శ్రమ, పట్టుదలలే నేటి ఆదరాభిమానాలకు నిదర్శనం. ఎమ్పీ ల్యాడ్స్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి సహకారంతో వార్డు పరిధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజి కాలువలను నిర్మించి "మురుగు"ను పాలద్రోలడం ప్రత్యేకత. ప్రతి స్తంభానికి లైటు వేయించి ప్రజలకు అసౌకర్యాన్ని తొలగించడం జరిగింది. కల్వర్టుల నిర్మాణంతో వార్డు సమగ్ర అభివృద్ధికి పాటుపడడంతోపాటు వ్యక్తిగత సమస్యలైన తెల్లరేషన్ కార్డులు, అంత్యోదయ అన్నపూర్ణ పెన్షన్లు విరివిగా ఇప్పించారు. మీరు గతంలో చేసిన పనులే నేటి గెలుపుకు సోపానాలు అవుతాయని విశ్వసిస్తూ,



ఇదే మన ఎన్నికల గుర్తు

మీ అమూల్యమైన ఓటు ముద్ర కళ్ళజోడు గుర్తుపై వేసి ప్రగతికి పట్టం కట్టవలసినదిగా ప్రార్థన.



పి.సయ్యదున్నీసా బేగం, 20వార్డు కావలి ప్రజా సమితి అభ్యర్థి

సినిమా

నా వల్లు... నా ఇష్టం!

హాలీవుడ్‌నే ఆకర్షించిన బాలీవుడ్ హీరోయిస్ మల్లికా షెరావత్ తన దుస్తుల విషయంలో స్నేహితులు, శ్రేయోభిలాషులే కాదు ఆఖరికి తన తల్లితండ్రులు వ్యతిరేకించినా చలించే ప్రసక్తే లేదంటుంది. మల్లిక ధరించే దుస్తుల విషయంలో విమర్శలను ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని ఆమె వద్ద ప్రస్తావిస్తే "నన్ను ఎవరేం అనుకున్నా సరే. నా పంథా నాదే." నా కోసం నేను

మల్లికా బరితెగింపు

జీవిస్తున్నాను. మరొకరి కోసం బ్రతకడం లేదు. ఈ విషయంలో మార్లిన్‌మన్రో, బ్రిగెట్ భార్డట్, సల్మాహయెక్, జూలియనే మోర్ తనకు ఆదర్శమంటుంది. వారి ఆలోచనలతో నా ఆలోచనలు దాదాపుగా ఏకీభవిస్తాయంటూ కాస్త ఆవేశంగా బదులిచ్చింది.

పెళ్లిప్పుడు కాదు

పెళ్లి పట్టు చీరతో నిండుగా అలంకరించుకొని కనిపించిన జ్యోతికను సంగతేమిటని అడిగాను. ఏం లేదు. వెరైటీగా వుంటుందని ఇలా పట్టు చీరతో ఒక అడ్వర్టయిజ్‌మెంట్ షూటింగులో పాల్గొన్నాను. ఇప్పట్లో పెళ్లి గట్రా ఏమీ లేదు. షూటింగుల్లో బిజీగా వున్నాను. బోలెడన్ని అవకాశాలొస్తున్నాయి. ఇప్పుడు పెళ్లాడితే ఎలానంటుంది. కాస్త కుంటుతూ నడుస్తున్నారని ప్రశ్నిస్తే, బాబోయ్ షూటింగ్ సమయంలో కాలికి దెబ్బ తగిలిందంతేనండీ. మీడియా వారు అన్నిటినీ ఆరా తీస్తారు. ఏవేవో రాసేస్తారు. మీకు దణ్ణం పెడతాను. 'జూన్ 12' చిత్రం కోసం పనిచేస్తుంటే దెబ్బ తగిలింది. ఇంకేమీ లేదు. నన్ను వదిలెయ్యండని వడివడిగా కారెక్కింది.

త్రిష పారితోషికం 75 లక్షలు

తెలుగు పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకొంటున్న హీరోయిన్‌గా త్రిష పేరుగాంచింది. ఒక సినిమాలో నటించినందుకు త్రిష 75లక్షలు తీసుకొంటుందగా హీరో చిరంజీవి 5కోట్లు పుచ్చుకొంటూ మెగాస్టార్‌ననిపించుకొంటున్నాడు.



'నాయకుడు' చిత్రంలో రాజశేఖర్, నమిత

ముద్దే... నేరమా?

చంద్రముఖి చిత్రంలో రజనీకాంత్ సరసన నటించిన నయనతారను తెలుగు, తమిళ ప్రేక్షకులు విపరీతంగా అభిమానించారు. మంచితారగా నయనతారకు కితాబునిచ్చారు. తమిళ చిత్రం వల్లవన్‌లో వర్ధమాన నటుడు శింబు, నయనతార పెదాన్ని ముని పంటితో లాగి కొరకటం పోస్టర్లుగా బయటకు రావడం చూసి తమిళ ప్రేక్షకులు ఆమెను పాడు పిల్లగా అభివర్ణిస్తున్నారు. కాని ఈ విమర్శలను నయనతార పట్టించుకోవడం లేదు. నా మట్టుకు నాకు ముద్దు పెట్టుకోవడంలో ఎటువంటి తప్పో, అశ్లీలమో గోచరించడం లేదు. ముద్దు ఎంతో ప్రత్యేకమైనది. సెలవు ముగిశాక మిలటరీకి తిరిగి వెళ్లే సైనికుడు గాఢంగా కౌగిలించుకొని గట్టిగా భార్యకు పెట్టే ముద్దు వుందే... అది వియోగ దుఃఖంలో కలిగిన ఉద్వేగంతో పెట్టిన ముద్దు. బడికి వెళ్లే కొడుకుకు తల్లి దూదితాకిడి వంటి తేలిక ముద్దులు పెడుతుంది. ఇక మూడోది భార్యాభర్తలు పెట్టుకొని ఆనందించే ముద్దులూ అవి వారి పర్సనల్ పంచ్. సినిమాలో హీరో హీరోయిన్లు పెట్టే ముద్దులు రెండో రకానివి. దీనిలో అశ్లీల మెక్కడుందంటుంది.

నయనతార ప్రశ్న

మగాడే కనిపించలేదు

అప్పుడెప్పుడో 'ఇయం' చిత్రం ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకొన్న సదాకు 'అపరిచితుడు' హిట్ తర్వాత లిక్కలేనన్ని అవకాశాలొస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమెను ప్రేమను పంచే హీరోయిన్‌గా నటిస్తున్న మిమ్మల్ని ఆకట్టుకొన్న వారెవరైనా వున్నారా అని అడిగాను. దీనికి సమాధానంగా ఏ మగాడ్ని చూసినప్పుడు మనసులో స్పార్క్ రావాలండీ. కళ్ల రెపరెపలాడాలి.

సదా చతురు

అట్లాంటి పురుషుడెవరూ ఇంతవరకు నాకు తటస్థ పడలేదు. అదీగాక, సినిమా అనేది ఒక ఎవరెస్ట్ శిఖరం వంటిది. ఒకటి రెండేళ్లలో ఆ శిఖరాన్ని చేరుకోవాలి. నేనిప్పుడు తీవ్రంగా ఆ కొండను ఎక్కే ప్రయత్నంలో వున్నాను. ఈ సమయంలో ప్రేమ ఏనుగులు దారికి అడ్డం వస్తే ఎలానంటుంది.

నైట్ పార్టీల్లో తెలుగు తారలు

ముంబాయి కాస్మో పాలిటన్ సంస్కృతి హైదరాబాద్‌కు దిగుమతయ్యింది. నైట్ పార్టీలు, జామ్ సెషన్‌లు జామ్‌జామ్ అంటూ స్టార్ హోటల్స్, పబ్స్‌లో జరుగుతున్నాయి. ఈ పార్టీలకు సెలబ్రిటీల్ని ఆహ్వానించడం రొటీన్. సాయంత్రానికి షూటింగ్ కంప్లీట్ చేసుకొని నైట్ పార్టీలకు తయారవుతున్నారు కుర్రతారలు. వీళ్లలో తరచూ కనిపించేది మోహన్‌బాబు కుమారులు, తరుణ్, అల్లు అర్జున్, వెంకట్, రాణా, నితిన్‌తో పాటు హీరోయిన్ శ్రియ, ఛార్మి, కామ్నజర్మలానీ కూడా ఎక్కువ నైట్‌పార్టీలకు వస్తారు. ఈ పబ్‌లలో ఆర్తీ అగర్వాల్, నితిన్ చేసిన గొడవ అందరికీ తెలిసిందే. ముఖ్యమైన పార్టీలకు నాగార్జున, వెంకటేష్ వచ్చినా లేట్‌నైట్ వరకు వుండకుండా వెళ్లిపోతారు.

ఎంట్రుకాయలను తినే కిమ్‌శర్మ

బాలీవుడ్ తారల తీరే వేరు. ఒక తార తాబేళ్ల రక్షణకు

తొరవ 11వ పేజీలో

ఒక్కడే... ఒకసారి చూడాచ్చు!

నిజాయితీ పరుడు, ధైర్యవంతుడు అయిన ఒక ఐపిఎస్ అధికారి కథ ఇది. ఘోరాలు, నేరాలు విలయతాండవం చేస్తున్న ప్రదేశానికి వెళ్లి అక్కడి సంఘ వ్యతిరేక శక్తుల్ని అరికట్టడంలో చురుగ్గా వ్యవహరించే ఆ అధికారిని, రాజకీయ నాయకులు పావుగా వాడుకునేందుకు ప్రయత్నించినా విధి నిర్వహణలో రాజీ పడకుండా అక్కడి ప్రతి నాయకులతో పోరాటం సాగిస్తాడు. విజయం సాధిస్తాడు. ఉక్కుపిడుగు లాంటి ఆ అధికారి పేరు యుగంధర్. ఆ పాత్రను పోషించిన యాక్షన్ హీరో శ్రీహరి, రాజకీయ నాయకులతో వివాదం, ఫ్యాక్షన్ గొడవల పరిష్కారంలో వీరోచిత ఇతివృత్తంతో శ్రీహరిని హీరోగా వుంచుకొని చంద్రమహేష్ దర్శకత్వంలో కె.మహేంద్ర, "ఒక్కడే" అనే టైటిల్‌తో చిత్రం నిర్మించాడు.

ఈ చిత్రం తాలూకు కథ గీతా ఆర్ట్ పిక్చర్స్ యూనిట్ తయారు చేసింది.

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

నేరాలు జరిగే చోటుకు పోలీస్ అధికారి వెళ్లాలి. వాటిని చాకచక్యంగా అరికట్టాలి. ఈ విషయం పాతదే అయినా, ఈ అంశం కొత్త ధోరణిలో తీర్చబడింది. పోలీస్ అధికారి పాత్రలో వైవిధ్యం కనుపర్చబడింది. కథ బిగువైన సన్నివేశాలతో, మలుపులతో ప్రభావితమైంది. నిజాయితీ గల పోలీస్ అధికారిని ఏకైక వీరుడుగా నిలబెట్టి, రాజకీయ దుర్భుధాన్ని ఫ్యాక్షనిజాన్ని తుద ముట్టించి అన్ని సమస్యలు ఆ ఒక్కడే పరిష్కరించగలగడం అన్న ధీమాను, నిర్ధయాన్ని, ఆ పాత్రలో నిరూపించబడింది. ఆ ఒక్క పోలీస్ అధికారే ఈ చిత్రానికి జీవం. శ్రీహరి తరహా యాక్షన్‌కు పెద్ద పీట వేసింది. ఫైట్లు, సన్నివేశాల చిత్రీకరణలో కొత్త పంథా అనుసరించబడింది. భీకరమైన హింస ఏ మాత్రమూ లేదు. ఆద్యంతము ఉత్కంఠత కలిగించే సన్నివేశాలున్నాయి. ఇవన్నీ ప్రేక్షకులకు నూతన అనుభూతి నిస్తాయి. గతంలో వచ్చిన పోలీస్ చిత్రాల్లోని పోలీస్ అధికా

తొరవ 11వ పేజీలో

శ్రీరామదాసులోనూ శృంగారం

దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు తీసే చిత్రాల్లో హీరోయిన్ వానపాట, ఆమె బొడ్డు మీద వాలే పావురాలు, శరీరపు ఒంపుసొంపులు ఇవన్నీ గుర్తుకు వస్తాయి. రాఘవేంద్రరావు సాంఘిక చిత్రాలు తీసినా, పౌరాణికం, చారిత్రక చిత్రాలైనా సరే... ఇవన్నీ వుండాల్సిందే. భక్తిరస చిత్రం అన్నమయ్యలో కూడా ఈ మసాలాలన్నీ వున్నాయి. శ్రీరామదాసు చిత్రంలో హీరోయిన్‌గా నటించను జ్యోతిక మొదట ఒప్పుకొంది. పౌరాణిక చిత్రమైనా దీనిలో అందాల ఆరబోత చేయాలని రాఘవేంద్రరావు చెప్పడంతో తప్పుకొందట. దీంతో జ్యోతిక స్థానంలో స్నేహను తీసుకొన్నారు. పెళ్లి చేసుకోబోతున్న తరుణంలో సెక్సీగా నటించడం మంచిది కాదన్న భావనతో దర్శకేంద్రుడి ఆఫర్‌ను జ్యోతిక త్రోసిపుచ్చిందంటున్నారు.

ఐశ్వర్యకు మీరా సవాల్

సౌందర్య రాశి, నటనలో మేటి ఐశ్వర్యరాయ్‌కు పాక్ నటి మీరా సవాల్ విసురుతోంది. ఉమ్రావ్ జాన్ చిత్రంలో ఐష్ కంటే మరింత మెరుగుగా నటించగల

రాఘవేంద్ర రావా... మజాకా?

నని ఆమె చెప్పుకొంటూంది. ఐశ్వర్య ఉమ్రావ్ జాన్‌లో పోషించినటువంటి పాత్ర నాకు లభించింది. ఈ పాత్రను ఐశ్వర్య కంటే బాగా చేయగలనని సవాల్ చేస్తున్నా ఆమె కంటే నేనే సెక్సీగా వుంటా. దుర దృష్టవశాత్తూ పాక్‌లో అందాల పోటీలు లేవు. లేదంటే మిస్ వరల్డ్ పోటీల్లో

తొరవ 11వ పేజీలో

CAR ZONE

మీ కార్లకు కావాల్సిన A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సరసమైన ధరలకే లభించును.

Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303




నెల్లూరు నగర 22వ డివిజన్ ఓటరు మహాశయులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు కుమలం గుర్తుకే తమ అమూల్యమైన ఓటు ముద్ర వేసి నన్ను గెలిపించి, ఆశీర్వదించ ప్రార్థన.

కాకి

మూర్తిరాజు కాకేశ్వరరావు

Retd. Spl. Asst. Syndicate Bank, B.V.Nagar, Nellore. Cell: 98490 28794

పోలింగ్ తేది: 24.09.2005



కళ్లజోడు గుర్తుకే మన ఓటు

మా సోదరుడు, మనవాడు మంచివాడు యువకుడు అయిన మేకల నరేంద్రరెడ్డి గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవచేసి బడా నాయకుల అంతర్గత విభేదాల కారణంగా టిక్కెట్టు కోల్పోయి మిత్రులు, శ్రేయోభిలాషులు, పేద ప్రజల కోరిక మేరకు 23వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మేకల నరేంద్రరెడ్డి గారి కళ్లజోడు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించ ప్రార్థన.

మేకల నరేంద్రరెడ్డి గారు
23వ డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి

ఎ.వి.రమణ & బ్రదర్స్ - కె.తిరుపతిరెడ్డి - ఎ.వెంకటేశ్వర్లు (D.R.)
పట్నం పాజరత్తయ్య - పాలవల్లి శంకర్‌రెడ్డి
మరియు కళ్యాణి నగర్ మిత్రమండలి

వారఫలాలు

తేది 17-9-2005 నుంచి 23-9-2005 వరకు మీనంలో రాహువు; మేషంలో కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో కేతు, రవి, బుధ, గురువులు; తులలో శుక్రుడు; కుంభ, మీన, మేష, వృషభ రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు కొనసాగుతారు. అస్తి వ్యవహారాలు, రావలసిన బాకీలు పరిష్కారమవుతాయి. ఈ వారం ఆదాయం తగ్గుతుంది. అయినా అవసరాలకు డబ్బు లభించి పనులు జరుగుతాయి. వ్యాపార, డబ్బు పెట్టుబడులలో నిలద్రొక్కుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు అధికార వర్గం వల్ల ఇబ్బందులు, వత్తిడి పెరుగుతుంది. యంత్రాలు, విలాస వస్తువులు కొంటారు. విద్యా ప్రగతి సామాన్యంగా వుంటుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. గృహ, వాహన రిపేర్లుంటాయి. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1, 2 పాదాలు)

వాణిజ్య, పరిశ్రమ రంగాలలో ఆదాయం బాగుంటుంది. వృత్తి వర్గాల వారికి ఆశించిన రాబడి వుండదు. అనుకున్న పనులు త్వరగా జరుగుతాయి. ఉద్యోగ పరంగా బాధ్యతలు పెరిగినా, నిర్వహణా సమర్థత బాగుంటుంది. అధికారులు, మిత్రుల సహాయం పొందుతారు. కుటుంబ సభ్యులలో ఒకరికి, మీకు ఆరోగ్యం సరిగా వుండదు. ఇతరులకు ధన సహాయం, హామీలు ఇస్తారు. కొంత జాగ్రత్త అవసరం. శుభకార్య ప్రయత్నాలు బాగుంటాయి. విద్యాప్రగతి, కొత్త పరిచయాలుంటాయి.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

బాధ్యతల నిర్వహణలో సొంత నిర్ణయాలు చేయాలి. ఇతరులు మిమ్మల్ని తప్పుదారిలో నడిపిస్తారు. అనుకున్న పనులు త్వరగా జరుగుతాయి. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఆదాయం కూడా బాగుంటుంది. ఉద్యోగులకు ఎక్కువ పని పెరిగి, అధికారుల వద్ద గుర్తింపు పొందుతారు. సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుంది. కొత్త వ్యాపార అవకాశాలు, డబ్బు పెట్టుబడుల అవకాశాలు, షేర్లపై లాభాలుంటాయి. శుభకార్యాలు నిర్ణయమవుతాయి. అన్ని విషయాలలోనూ శ్రమ పడతారు. స్థిరాస్తులు కొనడం, బాకీలు తిరిగి పొందడం జరుగుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

పెండింగ్‌లో వున్న పనులు అనుకూలంగా మారుతాయి. ఆదాయం బాగుంటుంది. కుటుంబ సభ్యులు ఖర్చు పెంచుతారు. కొత్త కొనుగోళ్లు జరుగుతాయి. ఇతరులకు సహాయపడి నిందలు పడతారు. అధికారులు, మిత్రులు సహాయపడతారు. ఉద్యోగులకు పని భారంతో పాటు, గుర్తింపు గౌరవాలుంటాయి. దూర ప్రయాణాలకై ప్రయత్నం జరుగుతుంది. పెట్టుబడుల విషయంగా, వ్యాపార భాగస్వామ్యంలో అవకాశాలు పొందుతారు. స్థిరాస్తులపై ఆదాయం, ప్రజా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుంది. శుభకార్య ప్రయత్నాలు తగ్గుతాయి. విద్యావృద్ధి వుంటుంది. ఆరోగ్య లోపముంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

కుటుంబ విషయాలలో మీ నిర్ణయాలు సభ్యులు ఒప్పుకోక పోవచ్చు. ఆదాయం బాగుంటుంది. వ్యాపార, పారిశ్రామిక విస్తరణకు అవకాశాలు, రుణాలు లభిస్తాయి. పనులు మాత్రం ఆలస్యమై, మనస్తిమితం లేకుండా చేస్తాయి. రావలసిన బాకీలు నిలబడి పోతాయి. వారం మధ్యలో ఆరోగ్యం బాగుండదు. కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్యం లోపిస్తుంది. రియల్ ఎస్టేట్స్, షేర్లు లాభిస్తాయి. ఉద్యోగార్థులకు అవకాశాలు, దూర ప్రయాణాలు నిర్ణయం కావడం జరుగుతుంది. వాహన రిపేర్లుంటాయి. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది. రాజకీయ వర్గాలకు ఎదురు దెబ్బలు తగులుతాయి.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

ఆశించినంత రాబడి లేకపోవడంతో అవసరాలకై అప్పు చేయాల్సి వుంటుంది. వ్యాపారం కొంత స్తబ్ధతగా వుంటుంది. స్థిరాస్తుల మీద, షేర్ల మీద స్వల్ప లాభాలుంటాయి. వ్యవహారాలలో పొరపాట్లు జరిగి నిందలు పైనబడతాయి. సన్నిహితులే వంచించే అవకాశముంది. వాహన రిపేర్లు, గాయాలుంటాయి. ప్రత్యర్థులకు మంచి అవకాశాలు వున్నందున మీ ప్రయత్నాలు సరిగా జరగవు. విద్యా ప్రగతి బాగుంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఆశావహంగా వుంటాయి. ఉద్యోగ రంగంలో పని పెరుగుతుంది. శ్రమ పడతారు. శుభకార్య ప్రయత్నాలు తగ్గుతాయి.

పంచాంగం

సెప్టెంబరు తిథులు

భాద్రపద శుద్ధ

17 శని చతుర్థి ఉ.10.46గం.ల వరకు
18 ఆది పూర్ణిమ ఉ.8.10 గం.ల వరకు

భాద్రపద బహుళ

19 సోమ పాడ్యమి ఉ.6.10గం.ల వరకు తర్వాత విదియ వూర్తి
20 మంగళ తదియ రా.2.50గం.ల వరకు
21 బుధ చతుర్థి రా.1.50గం.ల వరకు
22 గురు పంచమి రా.1.18గం.ల వరకు
23 శుక్ర షష్టి రా.1.16గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

డబ్బు చేతిలో నిలవడం కష్టం. ఏదో ఒక ఖర్చు రూపంలో పోతుంది. అయితే వాయిదా పడుతున్న పనులలో అనుకూలత వుంటుంది. బాకీలు వసూలు కావడం కష్టం. విద్యార్థ లకు చదువుపై కంటే ఇతర విషయాలలో ఆసక్తి పెరుగుతుంది. కాంట్రాక్టర్లు, భూ సంబంధ వ్యాపారాలు చేసే వారికి శ్రమ, చికాకులుంటాయి. వ్యాపార విషయాలలో ఇతరులతో విభేదాలుంటాయి. నిరుద్యోగులకు ఆశాజనకంగా వుంటుంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగులకు పనిభారం, బాధ్యతలు పెరుగుతాయి. దూర ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీ వ్యాపార ప్రయత్నాలకు, అధిక సంపాదనకు మిత్రులు, సన్నిహితులు సహకరిస్తారు. కొత్త వ్యక్తుల పరిచయం, ఎదురు చూసే రుణాలు పొందడం, కొత్త వస్తువులు, మిషినరీ కొనడం జరుగుతుంది. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకొని కొద్ది మనస్తాపానికి గురయ్యే సూచనలున్నాయి. కొత్త కాంట్రాక్టులు, ఏజన్సీలు పొందడానికి మంచి సమయం. స్థిరాస్తుల క్రయవిక్రయాలలో మోసపోయే ప్రమాదముంది. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగి గుర్తింపు పొందుతారు. ప్రయాణాలు కొంత విపరీత ఫలితాన్నిస్తాయి. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆర్థికంగా బాగుండి, వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం పెరుగుతుంది. రావలసిన బాకీలు లభించడం, రుణ సౌకర్యాలు, పెండింగ్ కేసులు అనుకూలం. ఉద్యోగ పరంగా పని పెరిగినా కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. అన్ని వ్యవహారాలలో అనుకూల పరిణామాలుంటాయి. ఉదరకోశ రుగ్మతలుంటాయి. ఇంటి బయట వ్యవహార దక్షత బాగుంటుంది. సన్నిహితులే ఇబ్బందులు కల్గిస్తారు. ఉద్యోగావకాశాలుంటాయి. షేరు, డిపాజిట్ల వల్ల లాభాలుంటాయి. ప్రజాసేవ కార్యాలలో పాల్గొంటారు. విద్యా ప్రగతి బాగుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి, రాబడి పెరుగుతుంది. ప్రభుత్వ పరంగా సహాయాలు పొందుతారు. మీ కృషిలో సహచరుల సహకారముంటుంది. స్థిరాస్తులు కొనడం, వాహనాలు, యంత్ర సామగ్రి కొనడం జరుగుతుంది. గృహ నిర్మాణ, రిపేర్లు చేపడతారు. ఉద్యోగ పరంగా గుర్తింపు బాగుంటుంది. సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటారు. దబ్బు పెట్టుబడికి అవకాశాలు లభిస్తాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. బంధువర్గ అనారోగ్య వార్తలు వింటారు. అనారోగ్య సూచనలున్నాయి. వారాంతంలో శుభవార్తలు వింటారు.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

మనస్తిమితం తక్కువగా వుండి, ధైర్యంగా పనులు చేయలేరు. వాణిజ్య పరంగా అవకాశాలు తప్పిపోతాయి. మీకు బంధువర్గంతో విభేదాలుంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగులకు అధికారుల వల్ల వత్తిడి పెరుగుతుంది. ఖర్చులు అనవసరంగా పెడతారు. వాణిజ్య రంగంలో పోటీ పెరిగి లాభాలు తగ్గుతాయి. షేర్లు, డిపాజిట్లు, భూముల నుంచి ఆదాయం స్వల్పంగా వుంటుంది. సన్నిహితుల వల్ల పనులకు ఆటంకాలు కలుగుతాయి. విద్యార్థులకు ఇతర విషయాలలో ఆసక్తి పెరుగుతుంది. అనవసర విషయాలలో జోక్యం చేసుకొని ఇబ్బందులు పడతారు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థిక స్థితి సామాన్యంగా వుంటుంది. ఆశించినంత రాబడి వుండదు. కుటుంబ సభ్యుల వల్ల మీకు కష్టం కలుగుతుంది. మనస్తిమితం వుండక బాధపడతారు. అదనపు పనుల వల్ల ఉద్యోగులకు శ్రమ పెరుగుతుంది. ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అనుకోని ప్రయాణాలు, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుంది. బంధువర్గం రాకపోకలు వుంటాయి. డబ్బు పెట్టుబడికి అవకాశాలు, వ్యాపార భాగస్వామ్యాలు లభిస్తాయి. విద్యా ప్రగతి బాగుంటుంది. నిలబడి పోయిన పనులు మళ్లీ మొదలు పెడతారు. కోర్టు కేసులకు అనుకూల సమయం.

ఆనం ఆంతరంగికుడు

8వ పేజీ తొరవ

ఉదయగిరి సమరం

(28 డివిజన్)

తిక్కవరపు రామిరెడ్డి లేఔట్, కేశవులు నగర్, న్యూమిలటరీ కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, పోస్టల్ కాలనీ, ఎస్‌బిఐ కాలనీ. ఓటర్లు: 4825; (బిసి మహిళ).

ఈ డివిజన్ మాజీ కౌన్సిలర్ కెవి రాఘవరెడ్డికి స్వంత ఇల్లు. 1981 నుంచి ఆయనే కౌన్సిలర్. ప్రతి వీధిలో ఆయన చేసిన అభివృద్ధి కన్పడుతుంది. ఆయన సతీమణి పోయినసారి కౌన్సిలర్. రాజకీయం తారుమారు కావడం, బిసి మహిళకు డివిజన్ కేటాయించడంతో రాఘవరెడ్డి కుటుంబం పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ డివిజన్‌లో ఎమ్మీ పనబాక లక్ష్మి ఇల్లుంది. కార్పొరేటర్ క్యాండిడేట్ ఎంపిక బాధ్యత ఎమ్మెల్యే మేకపాటి శేఖర్ రెడ్డికిచ్చారు. ఆయన వెంకటజ్యోతిని ఎంపిక చేశారు. తెలుగుదేశం అభ్యర్థి ఎంపిక మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిది. టి.మంజులను నిలబెట్టారు. దీంతో ఇక్కడ ఉదయగిరి రాజకీయ సమరం జరుగుతున్నది. చివరి క్షణంలో రాఘవరెడ్డి ఎవరికి చేస్తే వారిదే విజయలక్ష్మి. ఆయన టిడిపి వైపే మొగ్గుతున్నాడు.

కలకలం సృష్టిస్తున్న గౌడ్

(29 డివిజన్)

ఎన్‌సిసి కాలనీ, వెంగళరావు నగర్ (పార్ట్). ఓటర్లు: 4275; (బిసి మహిళ).

బిసిలకు కేటాయించిన ఈ డివిజన్‌లో రసవత్తర పోటీ నెలకొని వుంది. తెలుగుదేశం తరపున ముత్తరాశి కులస్తురాలు, స్థానికురాలు అయిన డి.అంకమ్మ నిలబడింది. కాంగ్రెస్ ఈ డివిజన్‌ను సిపిఎంకు ఇచ్చేసింది. ఆ పార్టీ తరపున షంషాద్ బేగం రంగంలో దిగింది. బిజెపి మాజీ కౌన్సిలర్ తన శ్రీమతి కామాక్షిని పోటీలో పెట్టాడు. వీరందరికన్నా ఉదయగిరి నరసింహులుగౌడ్ సతీమణి సుగుణమ్మ స్వతంత్రురాలిగా కలకలం సృష్టించేస్తున్నది.

ఇక్కడ పోటీ తెలుగుదేశం – సుగుణమ్మల మధ్యే జరుగుతున్నది.

రంగంలో బాలకొండయ్య కుమారుడు

(30 డివిజన్)

న్యూస్టేట్‌బ్యాంక్ కాలనీ, నేతాజీ నగర్(పార్ట్), వెంగళరావునగర్(పార్ట్). ఓటర్లు: 5503; (ఎస్‌సి జనరల్).

పూర్తిగా మాస్ ఏరియా. కాంగ్రెస్ టిక్కెట్ ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి తన అనుచరుడు స్వర్ణా వెంకయ్యకు ఇప్పించుకొన్నాడు. తెలుగుదేశం పార్టీ తరపున మాజీ కౌన్సిలర్ నావూరు శైలేంద్రబాబు పోటీకి దిగాడు. ఇండిపెండెంట్ ఆవుల రాజరత్నం నామినేషన్ సమయంలో సృష్టించిన కలకలం అంతా ఇంతా కాదు. ఫ్రెషర్ బిజెపి తరపున పోటీ చేస్తున్న శశిధర్ – మాజీ డిజిపి బాలకొండయ్య కుమారుడు. తండ్రి ఆశీస్సులతో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నాడు. డబ్బు బాగా ఖర్చు పెడుతున్నాడు. కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థులిద్దరికీ మంచి పేరు లేదు.

ప్రియమైన మిత్రునికి విజయాభవ



స్నేహానికి ప్రాణమిచ్చే నేస్తమా
ఎందరికో మీరు చేసిన సహాయాలతో జీవితాలు నిలబడ్డాయి.
వాళ్లలో నేను ఒకడ్ని
మీ విజయానికి శ్రమిస్తాం...
మిమ్మల్ని 44 డివిజన్‌లో విజేతను చేస్తాం!

షేక్ మాబూద్దీన్
44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

నిత్యులు
రఘురాం, నెల్లూరు

శ్రమకు గుర్తింపు

కావలి 14వవార్డు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం డ్రైనేజి, శానిటేషన్, త్రాగునీరు, వీధిలైట్లు వంటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వేసవిలో స్వంత ట్యాంకర్‌తో నీటి సరఫరా చేసి కావలి ప్రజల మనస్సులలో ప్రత్యేక స్థానాన్ని పొందిన **సన్నికంటి భాస్కర్‌రావు**ను ఆదరించి ఆశీస్సులందించండి.

కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించ ప్రార్థన

పోలింగ్ తేది: 24.09.2005



సన్నికంటి భాస్కరరావు
14వార్డు బిజెపి అభ్యర్థి

తిరుగుబాట్లు

4వ పేజీ కొరవ

వార్డు కౌన్సిలర్ పదవేనా అన్న విరక్తితో పోటీ నుంచి ప్రక్కకు తప్పుకొన్నట్లున్నాడు. దొరికిందే సందని, తన శిష్యుడు వైవి సుబ్బారావును తెలుగుదేశం తరపున ఇక్కడ నిలబెట్టాడు రమేష్‌రెడ్డి. అభ్యర్థి ఎవరైనా శ్రీధర్‌కృష్ణారెడ్డి ముఖం చూసి ఓట్లు పడే డివిజన్ ఇది. తెలుగుదేశానికి కంచుకోట.

మిత్రపక్షాల సర్దుబాటులో భాగంగా ఈ సీటును సిపిఐకిచ్చింది కాంగ్రెస్. ఆ పార్టీ అభ్యర్థిగా ఆర్టీసి బస్టాండ్ వద్ద సామ్రాట్ క్లినిక్ అధినేత, బిజెపి నేత వరదయ్య అల్లుడు డాక్టర్ సుధాకర్ పోటీ చేస్తున్నాడు. డాక్టర్‌కు డివిజన్ సరిహద్దులే తెలియవు. సిపిఐ నాయకుడు రామరాజు ఆయన్ను సందుగొందులు తిపుతున్నాడు. నెల్లూరులో క్లాస్‌గా ప్రచారం చేస్తున్న అభ్యర్థుల్లో డాక్టర్ సుధాకర్ మొదటి అభ్యర్థి.

కామ్రేడ్ల కంచుకోటలో బీటలు

(11డివిజన్)

రాయపుపాళెం, సరస్వతీనగర్, ఎన్టీఆర్‌నగర్. ఓటర్లు: 5492. (ఎస్టీ మహిళ).

ఈ డివిజన్ గత రెండు ఎన్నికల్లో కామ్రేడ్ల కంచుకోట. మాదాల శ్రీమన్నారాయణ, పిట్ల చెంచులక్ష్మి గతంలో గెల్చారు. ఈసారి పిట్ల చెంచులక్ష్మికి టిక్కెట్ ఇవ్వకుండా సిపిఎం టి.శివకుమారి అనే కొత్త యువతిని పోటీలో పెట్టింది.

పిట్ల చెంచులక్ష్మి సోదరుడు టిడిపిలో చేరి తన మొదటి భార్య కొండా సుబ్బమ్మకు మొదట టిడిపి టిక్కెట్ తెచ్చుకున్నాడు. అయితే ఓటర్లలిస్టులో ఆమె పేరు లేకపోవడంతో రెండవ భార్య కొండా కొండమ్మను చివరి నిమిషంలో పోటీకి దించాడు. మొత్తం మీద ఇద్దరు భార్యలుండడం ఆయనకు మంచి చేసింది.

ఈసారి టిడిపి ఈ వార్డులో గట్టి పోటీనిస్తున్నది. అంతిమ ఫలితం ఇప్పుడే చెప్పలేం.

కనిపించలేదు

9వ పేజీ కొరవ

నగ్న ప్రచారం చేస్తే, ఇంకొకరు పీతల్ని మహాప్రియంగా తింటానంటున్నారు. కిమ్‌శర్మకు ప్రోటీన్ ఫుడ్ అంటే చాలా ఇష్టమట. చికెన్, మటన్‌ల కంటే ఫిష్, పీతల వేపుడు దీనికి ఎంతగానో తోడ్పడుతుందంటుంది. ఈ వేపుడును మధ్యాహ్నం పూట తినాలి. రాత్రిపూట అసలు ముట్టకూడదు. ముంబాయి భామలు నైట్ పార్టీలలో ఎక్కువ టైం గడుపుతారు. నేను మాత్రం కంటి నిండా నిద్ర, ఎక్సర్‌సైజులకు ప్రాధాన్యం ఇస్తాను. వారంలో ఆరు రోజులు కచ్చితంగా ఎక్సర్‌సైజులు చేస్తాను. రెండు రోజులు గుండెకు బలాన్నిచ్చే వ్యాయామం, నాలుగు రోజులు బరువు పెరగకుండా స్లిమ్‌గా వుండే వ్యాయామం చేస్తానంటుంది.

శ్రీరామదాసు

9వ పేజీ కొరవ

నన్ను అడ్డుకోగల వాళ్లే లేరు. ఐశ్వర్య కంటే సినిమాల్లో నేను మరింత గ్లామర్‌గా, సెక్సీగా, అందంగా కనిపిస్తా. ఆమెతో కలిసి పనిచేయాలని వుంది. క్వీన్ ఆఫ్ బాలీవుడ్‌గా ఆమెకున్న పేరు దానితో పోతుందనే అనుకుంటున్నా అంటోంది దేర్ డెవిల్ మీరా.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

రులకు భిన్నంగా వున్న ఈ చిత్రంలో నిజాయితీపరుడైన పోలీస్ ఆఫీసర్ యుగంధర్ పాత్రలో శ్రీహరి నటనలోను, ఫైట్స్‌లోను ఇతర విషయాల్లోనూ గొప్పగా నటించాడు.

వెలిగొండ శ్రీనివాస్ వ్రాసిన మాటలను గూర్చి ప్రత్యేకంగా చెప్పక తప్పదు. వందేమాతరం శ్రీనివాస్ నేపథ్య సంగీతం సన్నివేశాలను, నటుల భావ ప్రకటనలను ఎదిగించింది. విజయకుమార్ ఫోటోగ్రఫీ కళాత్మకంగా వుంది. మిగతా నటీనటులు సంతోషి, నాగబాబు, ముఖేష్ రుషి, జయప్రకాష్‌రెడ్డి. ఎల్బీ శ్రీరాం, ధర్మవరపు వీరంతా బాగా నటించారు. చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించిన దర్శకుడు చంద్రమహేష్ అభినందనీయుడు.

రాయలసీమలో రాజ్యమేలుతున్న అరాచక శక్తులను అణచేందుకు నిజాయితీ పరుడైన ఐపిఎస్ పోలీస్ ఆఫీసర్ యుగంధర్(శ్రీహరి)ని హోంమంత్రి (నాగబాబు) పంపుతాడు. ఉద్దండుడైన ఫ్యాక్షనిస్టు(ముఖేష్ రుషి) వీర విహారం అతని ఆగడాలు అరికట్టేందుకు యుగంధర్ సర్వ శక్తులు ఉపయోగించి పోరాడుతాడు. ఇంతలో ఒక వింత మార్పు జరుగుతుంది. "రాయలసీమలో సంఘ విద్రోహ శక్తులను అణచటంలో నా పూర్తి సహకారం నీకు వుంటుంది., ముందుకు సాగిపో" అని యుగంధర్‌కు మాట ఇచ్చిన హోంమంత్రి ఉన్నట్టుండి ఫ్యాక్షనిస్టులతో చేతులు కలుపుతాడు. యుగంధర్‌ను దెబ్బతియ్యాలని చూస్తాడు. అయినా యుగంధర్ తన పట్టు వీడడు. రాజకీయ చదరంగంలో రాజకీయ నాయకులు స్వార్థ బుద్ధితో పోలీసు అధికారులను పావులను చేసి ఆడించాలన్న తీరును హోంమంత్రి మార్పులో రేఖా మాత్రంగా చూపబడింది. అందరూ చూడతగ్గ చిత్రమిది.

జై తెలుగుదేశం జై చంద్రబాబు

కావలి 27వార్డు ఓటరు మహాశయులకు విజ్ఞప్తి!

డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసి మురికి నుండి వార్డు ప్రజలకు విముక్తి కల్పించడం. అందుబాటులో రేషన్ షాపు ఏర్పాటు చేయడం, స్థానికంగా వార్డులో వుంటూ ఎల్లవేళలా వార్డులో త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజి, రోడ్లు పరిశుభ్రత సమస్యలపై ప్రథమ ప్రాధాన్యతతో పని చేయడం, అందరికీ అందుబాటులో వుండడం.



పోలింగ్ తేది: 24.09.2005

సదా మీ సేవలో...



కటారెడ్డి చంద్రశేఖరరెడ్డి
27వార్డు టిడిపి అభ్యర్థి

వైకిరి గుర్తుపై మీ పవిత్రమైన ఓటు ముద్ర వేసి గెలిపించ ప్రార్థన

పంచమ వర్ధంతి



కీ॥శే॥ శ్రీ జక్కా రంగారెడ్డి

(మరణం - 18.09.2000)

మహనీయుని దివ్యస్మృతికి మా భాష్పాంజలి

జక్కా కామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా రాధాకృష్ణారెడ్డి

జక్కా కోదండరామిరెడ్డి

జక్కా శ్రీనివాసులురెడ్డి

జక్కా శివనారాయణరెడ్డి

మరియు

కుటుంబసభ్యులు

ప్రగతికి పిలుపు - ఖాజావలి గెలుపు



షేక్ ఖాజావలి
13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



శ్రీమతి సోనియాగాంధీ
ఏఐసిసి అధ్యక్షురాలు



డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి



శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి
ఎమ్మెల్యే, సర్వేపల్లి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
ఎమ్మెల్యే, రాపూరు

మన కష్టసుఖాల్లో భాగస్తుడు
పిలిస్తే పలికేవాడు
రమ్మంటే వచ్చేవాడు
జనం మధ్య, జనంతో వుండేవాడు

షేక్ ఖాజావలి గారు

మనవాడు - బాలాజీనగర్‌వాసులకు ఆత్మీయుడు
అందుకే ఆయనకు ఓటేద్దాం
ప్రజల మనిషిని 'కార్పొరేటర్' చేసుకొందాం.
అఖండ విజయాన్ని చేకూర్చుదాం.

హస్తం గుర్తుకే




మన ఓటు

13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలు మరియు అభిమానులు

పోలింగ్ తేది:
24.09.2005

రాజ్యసభ సభ్యులు...తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ **శ్రీ టి. సుబ్బరామిరెడ్డి** గారి
జన్మదినోత్సవ శుభసందర్భంగా



సర్వ ధర్మ సమ భావన సమ్మేళనమ్



17 సెప్టెంబర్, 2005 విశాఖ పట్టణంలో

"నా పుట్టిన రోజునాడు విశాఖను ఒక ఆధ్యాత్మిక నగరంగా చూడాలనుకుంటాను. అందుకే ప్రతి సంవత్సరం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నాను. దైవారాధనతో పాటు సాటి మనిషికి సేవ చేసినపుడే ఈశ్వర కటాక్షం లభిస్తుంది.. దేవుడు ఒక్కడే ... మనం అందరం ఒక్కటే అనే సత్యాన్ని మళ్ళీ మళ్ళీమననం చేసుకోవడానికి ఈ సర్వధర్మ సమభావన సమ్మేళనం" - శ్రీ టి. సుబ్బరామిరెడ్డి

Innaguration by
His Holiness **Sri Sri Ravi Shankar**
FOUNDER OF ART OF LIVING FOUNDATION &
WELL KNOWN SPIRITUAL LEADER IN 140 COUNTRIES

మన దేశంలో గల హిందూ, ఇస్లాం, సిక్కు,
క్రైస్తవ మతాలకు చెందిన మహోన్నత
మతాధిపతులు, వారితో పాటు
కేంద్ర, రాష్ట్ర రాజకీయ అతిరథమహారథులు,
సినీ, కళారంగాలకు చెందిన
కళాకారులు పాల్గొంటున్నారు.
ఈ సభలో 18 దేవాలయాలకు చెందిన
ప్రధాన అర్చకులకు సన్మానం.
వికలాంగులకు, బలహీన వర్గాలకు
ఆర్థిక సహాయం.
వినోద, సంగీత కార్యక్రమాలు
విశాఖలో ఉదయం, సాయంత్రం జరిగే
ఈ సభలకు అందరూ ఆహ్వానితులే...



శంకరాచార్య శ్రీ శారదా పీఠాధిపతి, విశాఖ
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర
సరస్వతి స్వామీజీ



మహ్మద్ ఉస్మాన్ సాహెబ్ నక్షబంది



గురు సహదేవ్ సింగ్
హెడ్ గ్రంథి, గురుద్వార, విశాఖ



Most Rev.
Moses Dorboina Prakasham
Bishop of Kadapa